The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for
H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కను

1031169 GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూత నామ సంవత్సర మాఘ శు॥ ౫ శనివారము 24-1-31 { సంచిక ౬౯

మాక్డనాల్డుగారి స్వరాజ్య విధానము

భారతదేశము బాధ్యతాయుత స్వపరిపాలనము

బడయవలయును

రాజకీయ ఖైదీలను విడచుటకు భారత దేశములో శాసన బద్ధమైన శాంతి నెలకొల్ప బడ వలయును.

భారతీయ ప్రతినిధుల సహకారమునకు ప్రతిఫలమిదియా?

జనవరి ౧౯ వ తేదిన జరిగిన రౌండుటేబిలు సర్వసభ్యసమావేశమునందు బ్రిటిను ప్రధానమంత్రులగు, రౌండు టేబిలు సభాధ్యక్షులును అగు రామ్సే మెక్డొనాల్డుగారు ప్రసంగించిరి వారి [illegible] నుండి దిగువ భాగములు ముఖ్యములు.

పరిమిత పాలనము

మేము భారతదేశమును అణగచేసి మా లాభార్థము ఏలుచున్నామని తలచియున్నయెడల మా రాజులు [illegible] పార్లమెంటు వారు [illegible] ప్రసా[illegible] అర్థములను [illegible]. మాంటేగ్ ఛెమ్స్ఫర్డు సంస్కరణల సమయమునందు ముందు మేము కొన్ని వాక్కుల [illegible] తెలిపియుంటిమి. [illegible] అమాట [illegible] సైమను కమిషనును ఏర్పాటు చేసితిమి.

[illegible] కమిషనువారు ఎంతయో యోపికతో తమ కార్యమును నిర్వహించి [illegible] కలిపి ఏదేని ఒక [illegible] అనుకూలము కలుగ చేసినది [illegible] భారతదేశపు ముఖ్యా[illegible] లేకుండుట విచారకరమగు విషయము హిందూమహమ్మదీయ సమస్యగూర్చి మాటలాడుచు భారతదేశమున హిందూమహమ్మదీయ ఐక్యత [illegible] డా. మొరక్కె [illegible] వారు [illegible] సహాయమును నొసరింతురనియు తెలిపిరి

బర్మావిభజనము

బర్మావిభజనముగూర్చి ఉపసంఘము [illegible] యున్నది అని రాంజీగారు తెలుపుచు ప్రభుత్వమువారు దీనిగూర్చి తమ అభిప్రాయము ప్రకటించెదరని నుడివిరి

సైనిక సౌంకర్యము

భారతదేశమునకు సైనికవిద్య నేర్పుటకు సౌంకర్యము అవసరమని తలచునట్లుగనియు అట్టిది కొనసాగునని ప్రధానమంత్రిగారు సెలవిచ్చిరి.

సింధువిభజనము

[illegible] ఉపన్యాసమును గావించి ఇట్లు నుడివిరి. సింధువిభజనగూర్చి ఉపసంఘమువారు అనుకూలాభిప్రాయము నొసంగుటకు [illegible] సింధుగడలను [illegible] పరిశీలించవలయును.

సప్రూగారికి జవాబు

సర్ సప్రూగారి ఉపన్యాసము మాకు తెలిపి చేయున్నది అందువారు రాజకీయ ఖైదీల విడుదలగూర్చి యడిగిరి. భారతీయులు శాంతియుతముగా నుందురనిన మేము ఏట్టి యభ్యంతరమును ఈ విషయమున చూపము

సమాఖ్య ప్రభుత్వము

సమాఖ్య ప్రభుత్వముగూర్చి ప్రభుత్వపక్షమున మాకు తెలియ యుక్తమనగా బ్రిటిషిండియా దేశ సంస్థానముల ప్రభుత్వాంగములకుని పనిచేయావలసియుండును దీనివిషయమున దేశీయరాజులతోను బ్రిటిషిండియా ప్రతినిధులతోను పునరాలోచన గావించి ఏర్పాటు చేయబడును.

సంస్థానాధీశ్వరులు

ఫెడరలు విధానమును చేరునపుడు సంస్థానాధీశ్వరులు విషయములన్నిటిని సార్వభౌమునితో రాజప్రతినిధి ద్వారా సంప్రదించి ప్రవర్తించవలసియుండును. ఫెడరలు విధానమునకు స్వాధీనము చేయని [illegible] సంస్థానములు ప్రత్యేకముగ రాజప్రతినిధి ద్వారా సార్వభౌమునితో సంబంధము కలిగియుండి వ్యవహరించును దానికి సంస్థానములు ఫెడరేషనుతో సంబంధము కలిగియుండును ప్రస్తుత పరిస్థితులయందు రక్షణము విదేశాంగ వ్యవహారములు గవర్నరు జనరలుచేతిలోనే యుండును, ఆశాఖలను పరిపాలించుట కవసరమగు అధికారము గవర్నరు జనరలు కిచ్చుటకు ఏర్పాటులు చేయబడును,

గవర్నరు జనరలు అధికారము

ఇటులుండగాక అత్యవసర పరిస్థితులందు రాజ్యములో శాంతిని కాపాడుటకును స్వల్పసంఖ్యాకుల హక్కులకు భంగము లేకుండ కాపాడుటకును గవర్నరు జనరలే బాధ్యతను వహించవలసి యున్నది. ఈపనులను నిర్వహించుట కొరకు కవసరమగు అధికారముల నియమవలెను,

ఆర్థిక [illegible]

ఆర్థిక విషయమునుగూర్చి ఇండియామంత్రి యధికారముక్రింద స్వీకరించిన బాధ్యతలను నెరవేర్చు షరతులకులోనై ఆర్థిక శాఖాపరిపాలనా బాధ్యతను మార్పవలసి యుండును ఆర్థిక పరిస్థితులు స్థిరముగ నుండునటులను ఇండియా పరపతికి భంగము లేకుండగను ఏర్పాటుచేసి ఆర్థికాధికారమును మార్చవలెను. ఈ విషయమై రిజర్వు బ్యాంకునుగూడ చేర్చి

ఫెడరలు ప్రభుత్వ కమిటీ నివేదికలో కొన్ని మార్గములు చూపబడెను ఋణముల ఏర్పాటులు మారకపు విధానమునుగూర్చి తెలుపబడెను. క్రొత్త రాజ్యాంగ విధానములో వీటి [illegible] కిని ఏర్పాటు చేయవలెనని యుండుటచే అనుభవికలో [illegible] చిరి ఆర్థిక విశ్వాసమును (పరపతిని) కాపాడుటకు ఇండియాలో అన్ని పక్షములవారును ఈ ఏర్పాటులను అంగీకరించుట ముఖ్యావసరము. ఈ షరతులక [illegible] ఇండియా ప్రభుత్వము నకు స్వాయత్త శాఖలకు చెందిన విషయములందు ఖర్చును పరిశీలించుటకును ఆదాయమును చేకూర్చు పద్ధతులకును సంపూర్ణ ఆర్థిక బాధ్యత యుండును

భావి రాజ్యాంగము

ప్రస్తుతమున్న పరిస్థితుల ప్రకారము కేంద్ర శాసనసభకు కార్యనిర్వాహక [illegible] బాధ్యత [illegible] రాజ్యాంగ విధానమునకు [illegible] ప్రత్యేకాధికారము (రిజర్వుడు పవర్సు) ఏర్పాటుచేయుట యవసరము. స్వాతంత్ర్యముగల రాజ్యాంగవిధానము [illegible] సమాజము కాని [illegible] ప్రత్యేకాధికారము [illegible] గవర్నరు జనరలు ప్రత్యేకాధికారముల [illegible] అనుభవము [illegible] ఆత్యావసర [illegible] అధికారమును వినియోగించి బాధ్యతాయుత ప్రభుత్వ [illegible] భాగము [illegible]. ఈ విషయమై [illegible].

గవర్నరుల రాష్ట్రపరిపాలన [illegible] బాధ్యతతో కూడుకొనును గవర్నరు [illegible] శాసనసభ్యులనుండి [illegible] సమష్టి బాధ్యత కలిగి యుండును, [illegible] ఎక్కువ [illegible] పరిపాలన [illegible] ఏర్పాటు చేసెదరు ఫెడరలు [illegible] అవసరమగు అధికారము నే ఫెడరలు ప్రభుత్వము [illegible] విషయముల [illegible] అధికారము [illegible] స్వల్ప సంఖ్యాకులకును ఏట్టి అన్యాయము [illegible] కాపాడుటకును అత్యావసర పరిస్థితులందు శాంతిని కాపాడుటకును అత్యావసరమగు ప్రత్యేకాధికారము [illegible]. నియోజకాధికారము [illegible] ఎక్కువగా [illegible],

బ్రిటిషు కామన్వెల్తు జాతులతో డొమినియను ప్రతిపత్తిని కలిగియుండుటకేది లోపమున్నదో ఆ ఒక్క విషయమును పూర్తిచేసిన ఇండియా బడయునని విశ్వసించుచు మును [illegible] డొమినియను ఆట్లు ఫలించుటకు ప్రొత్సహించుచున్నాడను. డొమినియను పరిభుక్తమునకుండవలసిన బాధ్యతల భారమును చిక్కులను కలిగియుండుగాక గౌరవప్రదముగ బాధ్యతాయుత స్వపరిపాలనము బడయునుగాక,

రౌండుటేబిలుసభా తుదిరంగము

ప్రధానామాత్యుని తీర్మానము

ఓడ్వాయరు చర్చిలుగార్ల విచారము   స్వరూపమున్నగు ప్రతినిధుల సంతృప్తి

సర్ హైదరీగారి సూచన

తుది సమావేశము

రౌండుటేబిలు మహాసభయొక్క కడపటి సమావేశము జనవరి ౧౯ వ తేదీన జరిగెను. నాటి సమావేశమునకు లండను నగరములోయున్న సభా ప్రతినిధులందరును వచ్చియుండిరి. సెంటుజేమ్సు రాజభవనము జనులతో పూర్తిగ నిండియుండెను. మెక్డొనాల్డుగారు తమ యుపన్యాసమును ౧ గంటసేపు చదివిరి. అటు తరువాత పటియాలా మహారాజు సర్ మహమ్మదు షఫీ, బేగము షా నవాజుగార్లు బ్రిటను ప్రధానామాత్యుని ఉపన్యాసమునందలి ప్రకటనను అభినందించుచు ముచ్చటించిరి. స్వరూపముగా రుపన్యసించుచు రౌండుటేబిలుసభ మూడు ప్రధానాశయములను సాధించెననియు ఒకటి సమాహార ప్రభుత్వవిధానము రెండవది కేంద్ర ప్రభుత్వమునందు బాధ్యత, మూడవది భారతదేశము సన్నాహ రక్షణమునకు తగినస్థితిలో నుండవలెను అనుయు బ్రిటిషువారు భారతీయుల కోరికలకు మనిరనియు, కాంగ్రెసు నాయకులు వీరి భావము మారుకొనవలెనుననియు తెలిపిరి. రామస్వామి మొదలియారుగారు ఎన్నదినములనుండియో కోరుచున్న దేశీయులకోరుచున్న బ్రిటిషువారి హృదయపరివర్తనము నేటి సమావేశములో చూడగలుగుననియు బ్రిటిషువారు మరల జయించుకొన్న భారతదేశము సామ్రాజ్యభాగమై స్థిరముగ నుండగలదనియు వాక్రుచ్చిరి. జాఫరుల్లాఖాన్ గారు పునాదులకు బోయి నిర్మాణమారంభించి అప్పుడే గోడలనుకూడ కొంతవరకు నిర్మింపగలిగి మనియు, సమాఖ్య ప్రభుత్వముతో సంస్థానములకుగల సంపూర్ణ స్వాతంత్ర్యము రాష్ట్రములకు లేకుండుట విచారకరమనియు సూచించిరి.

అనంతరము ప్రధానమంత్రి దిగువతీర్మానమును ప్రతిపాదించెను —

"ఈ రౌండుటేబిలు సమావేశ సర్వసభ్య సమావేశమువారు ఉపసంఘముల నివేదికల నందుకొని పరికించిరి. సర్వసభ్య కమిటీవారి నివేదికలను మొదట చర్చించియే సర్వసభ్య సమావేశమువారికి పంపిరి. ఈ నివేదికలు తాత్కాలికములే యైనను ప్రతినిధుల ప్రత్యేక సూచనలు గూడనీ నివేదికలలో పొందుపరుపబడి యుండుటచే భారత రాజ్యాంగ విధానమును సిద్ధపరుచుట కివి మిక్కిలి అమూల్య లేఖములే యగును. ప్రధానమగు రూపనిర్మాణ విషయమున అత్యధికమగు నేకీభావ మేర్పడినట్లీ నివేదికల వలన స్పష్టమగుచున్నది. అటుపైని చర్చింపబడవలసిన వివరములను గూర్చి గూడ సహాయకములగు సూచనలు చాల చేయబడెను. ఈ కాన్ఫరెన్సువారు ప్రారంభించిన పనిని నిరంతరాయముగా కొనసాగించుటకు తగిన ఏర్పాటులను జేయవలెననియును మహమ్మదీయులు, నిమ్నజాతులు, సిక్కులు మున్నగు ప్రాముఖ్యతగల అల్పసంఖ్యాక సంఘముల హక్కులను కాపాడుటకు తగిన ఏర్పాటులను చట్టములోనే వ్రాయవలెననియును యీ కాన్ఫరెన్సువారు అభిప్రాయపడుచున్నారు."

ఈతీర్మానమును ప్రతినిధులందరు ఏకగ్రీవముగా నామోదించిరి. అన్ని ఉపసంఘముల నివేదికలు [illegible] ఆమోదింపబడెను.

ఉపసంహారము

మెక్డొనాల్డుగారు ప్రతినిధులందరికిని వందనము లర్పించుచు ఇంకను జరుగవలసినపని చాల హెచ్చుగాలదనియు సఫలత అనుకూలముగు ఫలించునట్లు భగవంతుని ప్రార్థించుచున్నామనియు నుడివిరి. అటుతరువాత ప్రతినిధులందరును లేచి నిలిచి సార్వభౌమునకును, ప్రధానామాత్యునికిని సాంగ్ర పభుత్వమునకు ఇండియా మంత్రికిని ముఖ్యమగు ధన్యవాదముల నొసగిరి. మరికొన్ని గీతములు బాండుమేళములపై మ్రోగింపబడెను. అంతనాటి సాయంకాలము ౭–౩౦ లకు మహాసభ విరమింపబడెను.

భారతీయ ప్రతినిధుల విన్నపము

భారతదేశమున సంస్థానములవారితో సంభాషించుటకును, సంస్థానాధీశులతో ఇదివరకు చేయబడిన సంధి పత్రములను పరిశీలించుటకును, సమాఖ్య ప్రభుత్వవిధానమును అమలులో పెట్టుటకై చేయవలసిన కార్యములను ముగించుటకును ఈ మహాసభయొక్క బ్రిటిషు ప్రతినిధులు త్వరగా భారతదేశమునకు రావలెనని భారత ప్రతినిధులు ప్రధానామాత్యుని కోరిరి.

ఓడ్వాయరు చర్చిలుగార్ల అభిప్రాయము

సర్ మైకేల్ ఓడ్వాయరుగారు రౌండుటేబిలు సభా ఫలితమును గూర్చి తెలుపుచు మరికొన్నాళ్ళకు బ్రిటిషు సింహముయొక్క తోలును పంపకము చేయుటకు ఈ సమావేశము జరుపబడెననియు, భారతదేశ పరిపాలనము వదలుకొనుటకై నేటి ప్రభుత్వమునకు సమ్మతి ఈసమావేశము నొసంగుచున్నదనియు, నుడివి హిందూస్థానమును పోగొట్టుకొనినచో బ్రిటిషు భానుడస్తమించుననియు కనుక నిచట జరుగు సమావేశమున భారతదేశమునకు నిజముగా దెబ్బ వచ్చుననియు వాక్రుచ్చిరి.

సర్ హైదరీగారి ఒప్పుదల

రౌండుటేబిలు సమావేశమున హైదరీగారు చివరనిట్లు నుడివిరి —

ఫెడరల్ విధానము బాగుగానే యున్నదని తెలియుచున్నది. గాన నేను దేశీయ సంస్థానములను ఈ సమాఖ్య ప్రభుత్వమున చేరనాచేసినంతవరకు ప్రయత్నించెదను. ౨ లేక ౩ మాసములలో నీ విధానమువల్ల భారతదేశమున కనుకూలము లేర్పడునని తలచుచున్నాను.

హైదరాబాదు ప్రతినిధుల విందు

సర్ అక్బరు హైదరీగారి యుపన్యాసము

జనవరి ౨౨ వ తేదిరాత్రి సెనాయ్ హోటలులో హైదరాబాదు ప్రతినిధివర్గమువారు మాక్డొనాల్డుగారికిని తక్కిన బ్రిటిషు క్యాబినెట్ సభ్యులకును విందు గావించిరి.

ప్రతినిధి వర్గమునకు నాయకులగు సర్ అక్బర్ హైదరీగారుపన్యసించుచు, మాక్డొనాల్డు, బెన్, రీడింగు మున్నగువారిని ప్రశంసించిరి. భారతదేశమునుగూర్చి మాక్డొనాల్డుగారివలె బాగుగ తెలిసియున్నవారెవరును. అదివరలో ప్రధానమంత్రిగా నుండలేదనిరి. రెండు దేశముల వారును కలిసి చర్చించికొనుటచే సందేహములన్నియుతొలగిపోయినవనియు, స్నేహభావము కలిగినదనియు హైదరీగారు నుడివిరి. తమ కవకాశమున్నను గూడ ముందుకు రాకుండ వెనుకనుండియే యెంతో ప్రయాసపడి బెన్గారు రౌండుటేబిల్ సభను జయప్రదముగ సాగించిరని వారిని ప్రశంసించిరి. తరువాత బ్రిటిషు నాయకులు చేసిన సహాయమునకు కృతజ్ఞత నొసగిరి.

"నైజాం గారి యాజ్ఞలననుసరించి శక్తివంచనలేక మా కర్తవ్యమును నిర్వహించితిమి. మా సంతృప్తితో ఒక అంశమును మా దేశమునకు మరలిపోవుచున్నాము. అన్ని యంశములను ఒకేసారి పరిష్కరింపగలమని తలంపరాదు. ప్రధాన విషయములలో మనకు ఏకీభావమునకు రాగలుగుటయే ముఖ్యము. గతి దీనికంటె ముఖ్యముగా మాక్డొనాల్డుగారే కారణము. మాయెదుట నున్న కష్టములను మేమెరుగుదుము. ఈ సమావేశమునకు రాకమునుపే మేము దారికి రావలసియుండెను. ఇది కష్టసాధ్యమే యైనను మేము దీనిని సాధింపగలమనియే తలంచుచున్నాము" అని సర్ అక్బర్ హైదరీగారు నుడివిరి.

మాక్డొనాల్డుగారి సమాధానము

హైదరీగారికి సమాధానము చెప్పుచు, ఆయనకు ప్రభుత్వమునందు బహుదినములనుండియు, గౌరవ మర్యాదలనుబట్టియు అంతర్జాతీయ సభలలో పెద్ద అగ్రగణ్యుల నిమాక్డొనాల్డుగారు ప్రశంసించిరి. నైజాం వంశమువారు కష్ట సమయములలో నెప్పుడును బ్రిటిషువారికి తోడ్పడుచువచ్చినారనిరి. రౌండు టేబిల్ సమావేశము జరుగునప్పుడు హైదరీగారు తమ సూచనలద్వారా, తనకు సహాయమొనర్చిరని మాక్డొనాల్డుగారు వారికి కృతజ్ఞత దెలిపిరి.

హైదరీగారు ఒక అజంతాచిత్రముల సంపుటమును ప్రధాన మంత్రికి కానుకగా నిచ్చిరి.

గీదాలు

—యక్షీ!

కాళిదాసులవారు ఇట్లా సెలవిచ్చారు
"పరిహాస విజల్పితంసఖే
పరమార్థేన నగృహ్యతాంవచః"

అని—

అంటే తమాషా కన్నే వన్నిటికీ కోపము తెచ్చుకోవద్దు" ఇట్లాప్రభృతి నాయకుగారు లంబాచౌడా జవాబొకటి యిచ్చినారు. దానిలో వారు చాలా కోపం చేసుకొని ఆగ్రహోదగ్రులైనారనినేను జవాబువ్రాస్తే ఇక నా మందు తారవినేను నోరమూసుకొంటి నాయకుగారికి హాస్యమంటే వచ్చనట్లుంది చె డుమూతుల పాములాగేటే కరచుటానికే వచ్చినారు. పాపము ఆమేధ్య్యాల్లు, లాయరుజార్జిగారు ధవటి పెద్దలతో యెట్లావున్నారో పాపం వారిని పత్రికలల్లో— కార్టూనులంటా— పటాలు వికారం వేసి చిత్రించేవారు ఒక్కొక్క తూరి పెద్ద పార్లమెంటు మంత్రులనె కుక్కలు, నక్కలుగా చిత్రించి వేస్తారు వారిను ఎంతెంతో కసిగా తిట్టారు వాండ్ల కవంతా అలవాటైనది, మానాయకుగారికి చేతకవోదన్న మాటయే!

గీదాలు

చెళ్లపిళ్ల శాస్త్రిగారు ఘంత సికాది అన్న వేదానికి గీతం వ్రాయ స్వేవాకినారు వేనకూడి యికేటుంది కు నాయకుగారిపై వ్రాసినప్పుడంతా వేదాలు గీదాలు అన్న వేదాని గీదాలే వ్రాస్తాను నాయకుగారికి తెలుగు సరిగా రాదు గీదాలంటే తిట్లు అనుకున్నారు మాభాషలో ప్రతిమాటకు పర్యాయంగా గీతా ము చేసేవాడుకమాకు వుంది మహారాష్ట్రులు భాండారమూ చేస్తారో లేక యింకారం చేస్తారో నాకు తెలియదు ఇంతేకాకుండా గీదలంటే "పక్కన దు గీత" అని చెళ్లపిళ్లయ్య చెప్పినాడు, గీదాలంటే వాక్యాలనిచ్చునని అని నేను చెప్తాను

పోయినకథ పోనియ్యండి మీకు కొత్తకథ చెప్తాను వినండి మొన్న శాసనసభ మళ్లి జరిగింది దానికి నేనేమో పోలేదుకాని దాట్లో జరిగినవిషయాలంతా ఒకయన చెప్పినాడు. అవిమీకు తెలియజేస్తా.

అవతార పురుషుడు

వెనెటు గిరింటు గారంతాకలిసి జిడ్డుకృష్ణమూర్తియనే ఆంధ్రసోదరుని అవతార పురుషునిగా తయారుచేసినారు కాని మ సికింద్రాబాదులో స్వయముగా తయారైన ఒక అవతార పురుషుడు ఒయలుదేరినాడు ఆయనవెంట — కోట్ల హిందువులున్నారంట ఆయనకు తెలిసినట్లు వేదాలు యెవరికిన్ని తెలియవట యెవరనుకున్నారు వీరు వీరే దండిస్వాములు అయితే సికింద్రాబాదులో కోమట్లు ఇంకాకొందరు హిందువుల తప్ప యెవ్వరికిన్ని విశేషంగా తెలియకుండా వుండడం దేశదురదృష్టం.

సుమారు నెల్లాళ్ల క్రింద మనకు పడమటి దిక్కున బొంబాయిలిట్లు పట్టపగలు పెద్ద నక్షత్రం వకటి పది దినాలవరకు కనపించింది పూర్వము యేసుక్రీస్తు పుట్టినప్పుడు పూర్వ వకనక్షత్రం కనిపించిందంట. మళ్లి యిప్పుడీ నక్షత్రం యెందుకు వచ్చిందీ అని ఆలోచిస్తూ వుంటిని ఎవరో మహానుభావులు పుట్టారేమో అనుకుంటి ఇప్పుడే కారణము తెలిసింది దండిస్వాములే అవతార మెత్తినందుకే నక్షత్రం వచ్చిందనుమా! నావంటి భక్తులంతా, తక్కిన — కోట్ల హిందువులకు యీరహస్యము తెలియ చేయుటకై మాబద్ధకొరకు విన్నవించుకొన్నాను దండిస్వామి! అడియేందాస్!

సహీంపావాదము

పండితులు మాల్వీలు శాస్త్రము పరాపేనము ఖురాను, కట్టలువిప్పి తూర్పుపడమర తెల్లియకుండా రెండు గంటలసేపు వాదించినారు వేదవిషయము "ఏభర్తయైన ౧౨ ఏండ్లలోపలవుండే తనభార్యతో సంభోగము చేసిన ఆకార్యము బలవద్గమనముగా భావించ వలసినది అనే శాసనముపై నమంచి మంచి పండితులు మాల్వీలు ఇట్లాటి శాసనం మాకు వద్దంటేవద్దు వద్దంటేవద్దు అని నాలిక పీక్కున్నారు ఎందుకండోయ్ చుట్టుపక్కల్యా పీ డ్లిట్లా చేస్తారు అనినాకు దీర్ఘంగా ఆలోచన పోయింది ౧౨ ఏండ్లలోపలి పిల్లలలో నేమిస్వారస్యముండ వచ్చునో అనికూడ ఆలోచించినాను. నాకేమిన్ని తోచలేదు పూర్వమొక పెద్దమనిషి చెప్పిన కథ నాకొకటి జ్ఞాపకంవస్తుంది అదేమంటే చెప్తావిన డి—

మేకపోతును యెవరుచూచిన కోసుకొని వండుకొని తినేవాళ్లు అంత గడ్డ కాలము వెంచుకున్న వకమేక సీధా బ్రహ్మదేవుని దగ్గరికిపోయి "తాతా! నమ్ములనే వకు పుట్టించినావు యెవరుచూచిన మమ్ములనే తింటారు" అని బంబ కొట్టుకున్నది బ్రహ్మదేవుడు నాలుగు తలకాయలనుండి నాలుకలు యెళ్లపెట్టి చప్పరించుకుంటూ "ఒరే! నిన్నజూస్తే నాకుకూడ తినవలె బుద్ధిపుట్టాది" అన్నాడట మేకపోతు ఒలనేలకువేసుకొనియింటికి వచ్చిందట నాటినుంచి మేకపోతులకు గొర్లకు తలనేలవేసుకో పడమైనది ఇట్లానేవుంది మానఆడ పిల్లలకథ ౧౨ ఏండ్లైతేమి ౧౦ ఏండ్లైతేమి- ఎప్పుడైతేమి—పని అంటారు శాసన ధిక్కారులు

* * * * *

అయితే వకమాట అందరు శాస్త్రాలు చదివి లెక్చరుకొట్టినారు. కాని సహీంపామాత్రము కొత్తతరహా లెక్చరు కొట్టినారు ఆయనవెనవెంట నాకలొట్టకన్ను గోసాయినెట బెట్టుకవచ్చినాడు ఆగోసాయికిఒకచిన్న పాపవుంది ఆమెకు వయస్సు ౧ యేండ్లే అంతే ఆ అమ్మాయి ౧౭ యేండ్ల దిలాగావుంది చూచారా అని ఆ అమ్మాయి బల్లమీదనిలబెట్టి అందరికి చూపించి గడ్డము దువ్వుకుంటూ కూర్చున్నాడు

* * * * *

అమ్మాయినిజంగా ౧౭ యేండ్ల పిల్లలాగా వుంది యేమిటి త్రము యీయనగూడ మంత్రోత్తజాలము ఏమైనా వుంచిస్తాడేమో అని తోచింది. కాని తర్వాత విచారించగా ఆఅమ్మాయి సహీంపావారి యింటియెదురుగా వుండే మఠములోని గోసాయిబిడ్డ నిన్ని ఆమెకు నిజంగా ౧౭ యేండ్లు నిండినాయనిన్ని ఆమె విషయములోకొన్ని మాసాలక్రిందయొక నీచుడు బలవద్గమనము చేయజూచినాడనిన్ని పోలీసులలోకూడ కొంత విచారణజరిగిందనిన్ని మంచి చెప్పుకోగా విన్నాను

* * * * *

పూర్వమొకాయన మాదొడ్లో యేడచూచినా రత్నాలే అయితే రాత్రి వస్తేనే చూపిస్తాఅన్నాడంట పొద్దున చూస్తే అవి మిణుగురుపురుగులంట ఈ కథ జ్ఞాపకము వస్తుంది సహీంపాగార కన్ని చిత్రతమైన లెక్చరు చూస్తే యింకా దేశభక్త ధర్మవీర నాయక్జీగారి విషయము నేను యీ శాసనమునకు నాయకులు ఆదినం యేమిన్ని మాట్లాడి వుండలేదు అనుకొంటిని కాని అది అబద్ధమయింది ఆయన సహీంపావక్తృతము తోకూర్చొని ఆఖరులో భయంకరంగా లెక్చరు కొట్టారంటా పెద్దకాయితాలకట్ట చేతిలో పట్టుకొని గర్జనిర్ఘోషవంగా గొంతెత్తి లెక్చరు కొట్టినారంట లెక్చర్లకేమి లేండి! మొన్న ఒకాయన జెండా తిలస్మాతును గురించి పురానాపూలు దగ్గర నిలబడి లెక్చరు ఒకతూరు నాలుగు బాషల్లో కొట్టావుంటే అదరు దంగైపోయినారు ఆయన గంటసేపు లక్చరుకొట్టిన తర్వాత యెవరిపాటికి వారు వారి యింటికి చక్కగా పోయిరి ఇంతసేపు గొంతు చించుకొన్నందుకు రెండు సీసాలుఖర్చు అయినవి ఒక ముసలాయన తనకు ఒళ్లునొప్పి వచ్చిందని ఒక ఆడామె తనకు కాళ్లునొప్పిందని ఆ సీసాలు కొన్నారు!

* * * *

నాయకుగారి లెక్చరు సారాంశమేమను కున్నారు ఆడపిల్లలకు ౧౪ ఏండ్లదాక ౧౬ ఏండ్లదాకా నిషేకము హుర్తము చేయకూడదు అని నేనున్నూ వప్పుకుంటాను కాని శాసనం ఏమిటి సర్కారువారు మా మతంలో యెందుకు దఖల్ ఇయ్యాల అన్నారు

* * * *

దేశభక్త ధర్మవీర గారు యెప్పుడుమాదిరి ఈశాసనం అంటు ముక్కచిట్టించారు అన్నిసరే గాని అయిదువ తినమేహోయిందన్నటు అన్నివప్పుకుటారుతీరాతోకవ కవచ్చేవరకుఖబర్దార్ శాసనం అంటేనావళ్లింతాయెందుకోదీ అంటాము.ఇంతములో యేమున్న స్వారస్యమున్నదోనారా యేమి అని నాకు తోస్తుంది ఈ వ్యక్తి రేపు యెక్కడచూచిన సంఘసంస్కారుల దబ్బబానే వుంది గాంధీజీ వీరికి జాస్తి కావున వీరికి పతికూలంగా పోతే బాగాలేదు ప్రతికూలం చేయకపోనే మా పద్ద మనుష్యులు యేమంటారో అనికూడ ఆలోచించి యుండవచ్చును ఈ రెండింటికి సమన్వయముచేసి సర్వసామర్థ్యము సంపాదించుకొనవలె అని పూనారు "శాసనము" అనే తడకను అడ్డముపెట్టుకొని యెట్లావిలుంటేఅట్లా ఆ తడకను తిప్పిపెట్టుకుంటే సరిపాయె అంతే,, అని అనుకున్నారా యేమి అని కొంచెపుఆలోచించినను పాశ్చాత్యులిటీవల ఒక యంత్రము కనిపెట్టారంట అది మనస్సులో వుండే భావాలు ఫోటో తీస్తాదంట! అది తెప్పించేవరకు యేమిన్ని అభిప్రాయము ఇయ్యకూడదని తీర్మానించుకొన్నాను. మా పాఠకుల కెవ్వరికైన ఆయంత్రము మేడదొరుకుతుందో తెల్పింటేనాకు దానిక్రయము వత్తా యావత్తు తప్పకుండా తెలియజేస్తే బాగుంటుంది అని మనవిచేసినాను.

ఇతి గీద మహావేదే ద్వితీయ మండల

గోలకొండ బుక్ డిపో

౧	కైశికుల నిర్ణయచంద్రిక	౧-౪-౦
౨	సంఘోద్ధరణము	౦-౮-౦
౩	పంచముల చరిత్ర	౦-౪-౦
౪	భారతీయ స్త్రీ ధర్మములు	౦-౪-౦

ఈ నాలుగు గ్రంథములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ శివశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయ వ్యాధి ౫ కృష్ణావారి ముక్తము ఉచితముగా పుస్తకములు బహుమతిగా పంపబడును. తపాల ఖర్చులు వేరు.

కొర్లకు మాలిమ్యతులు నూటికి రు ౩ లు,

గోలకొండ బుక్ డిపో

౧౭౮౧, ప్రతాపగంజు హైదరాబాదు దక్కను

స్థానిక వార్తలు

బీదరు గంగాఖేడ రైల్వే

రైల్వే బోర్డువారు నిజాం ప్రభుత్వమువారి [illegible] తో బీదరు నుండి గంగాఖేడమునకు రైల్వే లైను వేయుటకు అంగీకారమొసగిరని తెలియుచున్నది

నిజామాబాదు మ్యూచువల్ క్రెడిటు బ్యాంకు లిమిటెడు

ఈ పేరుతో నిజామాబాదు [illegible] బ్యాంకు స్థాపింపబడినది. వ్యవసాయ పరిశ్రామిక వాణిజ్య [illegible] వ్యవహారము జరుపుట దీని యుద్దేశము.

మెడ్రాసు దక్కన్ సంపాదకులు

మౌల్వీ సయ్యదలీ సా॥ [illegible] నగరమునకు [illegible] వాడు [illegible]

కాలమాన నివేదిక

ఇస్ఫందారు ౧౨ వ తేది [illegible] వర్షము కురియలేదు చలి వీచుచున్నది [illegible]

జనార్దనరెడ్డి ద్వితీయ వర్థంతి

[illegible] తేదికి సరియగు [illegible] ఇస్ఫందారు ౧౩౫౦ ఫసలి శనివారము సాయంత్రము ౬ గంటలకు రెడ్డి హాస్టలునందు [illegible] జనార్దనరెడ్డి గారి ద్వితీయ [illegible] [illegible] శ్రీమంత రాజా వేంకట రామారెడ్డి బహద్దర్ O.B.E. కొత్వాలుగారి అధ్యక్షత [illegible] సమయమునకందరు దయచేయ ప్రార్థితులు

పి. వి. రంగారెడ్డి కార్యదర్శి

రెడ్డి హాస్టలు

బాలభట వార్షిక ప్రతిజ్ఞోత్సవము

హైదరాబాదు బ్రిటిషు [illegible] బాలభటుల వార్షిక ప్రతిజ్ఞా పునఃప్రారంభోత్సవము Annual Renewal promise ceremony [illegible] లక్ష్మీనారాయణ రాంగోపాలుగారి [illegible] [illegible] తేది శుక్రవారము సాయంత్రము ౫ గంటలకు [illegible] చీఫ్ కమీషనరు [illegible] అధ్యక్షత [illegible]

[illegible] మొదటివారమున ఇంగ్లండునకు పోయెదరు.

విజయనగరము జట్టు ఆటగాండ్రు

హాబ్సుగారును, వారి సతీమణియు, గత బుధవారము నాడు ఇంగ్లండునకు పోవుటకై బొంబాయికి వెడలిరి. మహారాజ కుమారుగారు [illegible] [illegible] స్థలము నకు పోవుటకై వెడలిరి. [illegible] [illegible] టూర్నమెంటునకు [illegible] [illegible] టూర్నమెంటు [illegible] తెలియుచున్నది

ఇంగ్లండునుండి [illegible] ఆటగాండ్రగు హాబ్సు సట్‌క్లిఫ్‌గార్ల ఫోటో [illegible] విజయనగరము జట్టు వెంట భారతదేశమునకు [illegible] ఇచట హాబ్సు సట్‌క్లిఫ్‌ [illegible] బ్యాటింగు చేసినప్పుడు [illegible] వికెట్ (L B W) [illegible] ఫోటో [illegible]

నవాబు మొయినద్దౌల బహాదరు



టూర్నమెంటు స్థాపకులు

గెలుపొందిన విజయనగరపు జట్టు



పైవారు — మహారాజ కుమారు, హాబ్సు, సట్‌క్లిఫ్
మధ్యవారు — సి. కె. నాయుడు, [illegible] [illegible] [illegible]
క్రిందివారు — గోడాంబె, దేవధరు, మహబూబ్ [illegible]

[illegible] రబీ పైరులు బాగుగ [illegible] మహబూబునగరు జిల్లాలలో [illegible] [illegible] పశువులకు మేతయు, [illegible] మహబూబునగరు [illegible] నిజామాబాదు [illegible] పశువ్యాధికిలోనగు [illegible] బియ్యము జొన్నలు రూపాయికి [illegible] సేర్లు విక్రయింపబడెను గతసంవత్సరమిదే తారీఖున [illegible] సేర్లు అమ్మబడెను

వి. కె. గిరిగారి రాక

నిజాం స్టేటు రైల్వే కార్మిక సంఘాధ్యక్షులగు వి. వి. గిరిగారు గురువారము దయము బెంగుళూరు ఎక్స్‌ప్రెసుకో హైదరాబాదు [illegible] హైదరాబాదు [illegible] కార్మికుల [illegible] ప్రభుత్వ [illegible] తెలియుచున్నది [illegible] రైల్వే [illegible] [illegible] ప్రభుత్వ [illegible] [illegible] రైల్వే [illegible] [illegible]

మహారాజా బహాదరు పర్యటనము

ప్రధానమంత్రులగు మహారాజా కృష్ణప్రసాదు బహాదరు [illegible] తేదిన ఔరంగాబాదు అజంటా [illegible] పర్యటన [illegible] ప్రదేశములకు [illegible] 12 [illegible]

బ్రిటిషు తపాలశాఖా ప్రకటన

[illegible] తపాల [illegible] (Commemorative Postage Stamps) [illegible] ఆఫీసులలో విక్రయింపబడునని [illegible] ప్రకటింపబడెను [illegible] తపాల [illegible] [illegible] విక్రయింపబడును

శ్రీ మహా గాయత్రి యాగము

[illegible] [illegible] గాయత్రి యాగము [illegible] బడినది

డాక్టరు హంటుగారు

నిజాంస్టేటు రైల్వే [illegible] [illegible] డాక్టరు హంటుగారు [illegible]

శ్రీ భాగవత పారాయణ [illegible]

[illegible] శ్రీ దాశరథి స్వాములవారు [illegible] శ్రీ భాగవత [illegible] చేయుచున్నారని [illegible]

సర్ హైదరీగారి రాక

[illegible] బహాదరు నవాబు [illegible] తేదిన ఇచ్చటి [illegible]

[illegible] మొఖద్దమాలు

[illegible] దర్బారు [illegible] కొన్ని [illegible] చేయబడియుండెను [illegible] [illegible] [illegible] సంవత్సరము [illegible] చేయబడెను.

హాకీటూర్నమెంటు

[illegible] హాకీటూర్నమెంటు [illegible] తేదిని ప్రారంభమగును. వివరములు [illegible] ఎం. వి. [illegible] [illegible] ఎస్. [illegible]

గోలకొండపత్రిక
(ప్రమాదూతనామసం|| మాఘ శు|| ౫||
శనివారము

భారతీయులు కోరునదేమి?

గత తొమ్మిది వారములనుండి లండను నగరమునందు జరుగుచుండిన రౌండుటేబిలు మహాసభ జనవరి ౧౯ వ తేదిన విరమింపబడెను. నాడు బ్రిటిషు ప్రధాన మంత్రులును, రౌండుటేబిలు మహాసభాధ్యక్షులును, అగు రామ్సే మాక్డనాల్డు గారొసగిన గంభీరోపన్యాసము ఈ సమావేశమునందు పాల్గొనిన ప్రతినిధులకు ఆశాజనితమై యున్నది. సప్రూ, జయకర, మున్నగు నాయకులు స్వపరిపాలనా విధానమునకు పునాది వేయబడెననియు, దీనిపై దివ్యమైన భవనము నిర్మింపవచ్చుననియు, ఇప్పుడు సిద్ధపడుటయే కాక మా దేశాభిమానము [illegible] ప్రస్తుత దృక్పథము మార్చుకొనవలెననియే సెలవిచ్చుచున్నారు. సంస్థానాధీశులును, వారి ప్రతినిధులును, సమాఖ్య ప్రభుత్వము [illegible] దేశీయ రాజన్యులకు ఇది చేరుటకై సిఫార్సు చేయుదుమనియు, వాక్రుచ్చిరి.

సంస్థానాధీశుల వైఖరిగూర్చి ఆశ్చర్యపడుట కవసరములేదు. కాని సప్రూ, శాస్త్రి, జయకరు, మున్నగువారు ఈసభయందు పాల్గొనుటకై ఇంగ్లండుకేగుచున్నప్పుడు వారు కోరు రాజ్యాంగ విధానము [illegible] యత్నించెదమని తెలిపిరో దానికి భిన్నముగ నేడిట్టి పరిపాలనమునకు సంతుష్టులైరో, ఆలోచించిన ప్రతి భారతీయుడును విచారమును, ఆశ్చర్యమును నొందకపోడు.

మాక్డనాల్డుగారు సూచించిన రాజ్యాంగ విధానమునందు పేరునందు మాత్రమే మార్పు గలదు కాని దీర్ఘముగ నాలోచించిన అధికారము చెదరకుండనే యున్నది. కేంద్ర ప్రభుత్వమునందు ద్వంద్వ విధానము ప్రవేశపెట్టబడినది. ఇంతవరకు రాష్ట్రములయందున్నట్టి విధానము వలన దేశాభ్యుదయమునకు మార్గమేర్పడ లేదని భావింపబడు చుండగ, కేంద్ర ప్రభుత్వము నందిట్టి పద్ధతివలన నెట్టి మేలు కలుగునో యూహింపజాలకున్నాము. కనుకనే మాక్డనాల్డుగారి ప్రసంగము అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహక సభ [illegible] మాత్రము సంతృప్తి కలిగింప జాలకపోయెనని తెలియుచున్నది.

మాక్డనాల్డుగారు తుదకు రాజకీయ ఖైదీల విడుదల గూర్చి సమ్మతింప జాలకపోయిరి. వారు సత్యాగ్రహోద్యమము నిలిపివేయబడినచో ఇందుకై పూనుకొనెదరట. కాన ఇంతటి వ్యయప్రయాసముల కోర్చి భారతీయ ప్రతినిధులు పొందిన లాభమేమో గ్రహింపజాలకున్నాము. అయినను ఇప్పుడు ముగిసిపోయిన దేమియు లేదు. ముందు జరుగు సమావేశము నందైనను భారతదేశము నందలి సకల పక్షముల వారును సంస్థానాధీశులును, వారి ప్రజలును, ఏకాభిప్రాయులై భారతదేశాభ్యుదయమునకనువగు రాజ్యాంగ విధానమును సూచించి, భారతదేశ దాస్యశృంఖలములను తెగ్గొట్ట ప్రయత్నింతురు గాక!

రైల్వే కార్మికుల సమావేశము

వి. వి. గిరిగారి హితోపదేశము

గత గురువారమునాడు మెట్టుగూడెము (సికింద్రాబాదు) నందు నిజాం స్టేటు రైల్వే కార్మికుల మహాజనసభ జరిగెను. అందు సంఘాధ్యక్షులగు వి. వి. గిరి గారుపన్యసించిరి. లాయుడుజోన్సు, సర్ రెజినాల్డుగ్లాన్సి సర్ అక్బరు హైదరిగార్లతో ఫిబవరి నెలాఖరున సంప్రదించెదమనియు నిజాం ప్రభుత్వము [illegible] యుక్తమగు విషయముల నెడను సంవత్సరముకింద కొందరు కార్మికులకు బోనసు దొరకనందున కలిగిన నష్టము గూర్చియు సానుభూతి కలిగియున్నారనియు సర్ అక్బరు హైద్రీగారియొక్కయు లాయుడుజోన్సుగారియొక్కయు సానుభూతి వలన కార్మికులకు బోనసు లభించుటకు వీలు కలదనియు నొక్కి నుడివిరి.

వీరు నిజాం రైల్వే కార్మిక సంఘ పక్షమున రైల్వే అధికారుల సముఖమునకు పంపబడిన కార్మికుల ఇబ్బందులయొక్క నివేదనము (Memorandum) గూర్చి ప్రస్తావించుచు దీనిపై అధికారులు త్వరలో సహేతుకమైన ఆలోచన జేయుదురను విశ్వాసము గనపరచిరి. తాము మరలవచ్చి [illegible] అధికారుల [illegible] బోర్డువారి వద్దకు వెడలవలయునని సూచించిరి. సంఘీభావ

విద్యార్థుల కర్తవ్యము

సంయుక్త రాష్ట్రముల విద్యార్థి మహాసభయందు చదువబడుటకై పంపిన శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారి అధ్యక్షోపన్యాసము భావగర్భితమై యొప్పుచున్నది. విద్యార్థిబృందము గమనింపదగినదై యున్నది. విద్యార్థులు రాజకీయములలో ప్రవేశింపవచ్చుననియు, ఐరోపా ఖండమున దలి విద్యార్థులు గ్రంథసరసముకన్న దేశసంరక్షణమే యెక్కువయని భావించెదరనియు, భారతదేశములోని విద్యార్థులకు సర్వసాధారణముగ ప్రత్యక్ష వ్యవహారజ్ఞానము లేదనియు వీరు విద్య ముగింపగనే ఉద్యోగములకై ప్రాకులాడెదరు కాని దేశాభ్యుదయమునకై పాటుబడరనియు సూచించిరి. రెడ్డిగారు విద్యార్థులను సెలవుదివసములలో గ్రామాదులకు పోయి అచటి జనులకు సాంఘికవిషయముల గూర్చియు, లాక్యధర్మములను గూర్చియు, బోధించి తద్విజ్ఞానము కలిగింపవచ్చునని హితవు గరపిరి. ఇది యెంతయు సమంజసమై యొప్పుచున్నది.

మన రాష్ట్రపు విద్యార్థులు దేశమునందలి అవిద్యయను సంధకారమును పారద్రోలుటకై తీవ్రమైన కృషి చేయవలసియున్నది. మన గ్రామవాసులకు ఆరోగ్యపద్ధతులను బాగుగ బోధించవలసియున్నది. సాంఘిక విషయములలో కాలానుగుణముగ నెట్టి మార్పులవసరమో తెలుపవలసియున్నది. ఇట్టి ప్రచారము చేయుటకు పాఠశాల విద్యార్థుల కన్న కళాశాలవిద్యార్థులే తగియుందురు. కళాశాల విద్యార్థులకే సెలవుదినములు చాలకలవు. వారీ సెలవుదినములను గ్రామోద్ధరణమునకై వినియోగించిన తోడిపౌరులకు సన్మార్గము నకు [illegible] వారుకూడ లోకజ్ఞానము సంపాదించవచ్చును. ఇట్లు ప్రయత్నించని విద్యార్థియొక్క జీవితము కపటనాటకమై వ్యర్థమగుననుటలో సందేహము లేదు!

[illegible] సంఘము [illegible] దేశములు [illegible] ప్రచారము [illegible] తెలుపవలయునని యు, వెలుపలను, విధేయులై మెలగవలయుననియు కార్మికులకు ప్రబోధించిరి.

రైల్వే కార్మిక సంఘ ప్రకటన

లాలాగూడ, సికింద్రాబాదు కేంద్ర కార్యనిర్వాహక సభా సమావేశములయందు రైల్వే పనివాండ్రు లోనగుచున్న ఇబ్బందులగూర్చి చర్చింపబడెను. మొదటి విషయము [illegible] క్రింద సంఘపక్షమున రైల్వే అధికారులకు సమర్పింపబడిన పనివాండ్ర ఇబ్బందులగూర్చిన నివేదనము. ఈ విషయమున మహాసభ తలపెట్టిన నిజాం స్టేటు రైల్వే బోర్డువారివద్దకు మార్చి నెల మొదటివారమున అందు సూచింపబడిన విషయముల గూర్చి వారితో చర్చించుటకై రాయబారమంపుటకు తీర్మానింపబడెను. రెండవది ప్లేగు కన్సెషనులు. ఇట్టి కన్సెషను లొసగుట అధికారులకు సులభమైన విషయమే యైనను, వారట్లు చేయలేక పూర్వమొకప్పుడు పనివారలకై గుడిసెలు వేయించియుండిరి. ప్రానిడెంటు ఫండునుండి అప్పు లొసగియుండిరి. కాని ఇప్పుడు ఇవియన్నియు రద్దుచేయబడెను. కనుక ఈ విషయముగూర్చి అధికారులు త్వరగ శ్రద్ధవహించెదరని నమ్ముచున్నాము.

ఈ సమావేశములలో పాల్గొనిన ఆడికూలి వాండ్రు లాలాగూడ రన్నింగ్ షెడ్డులో కంట్రాక్టరు నియమింపబడెననియు, అతడు తనకూలి వాండ్రచేతనే పని జేయించుచున్నాడనియు, సంవత్సరముల కొలదినుండి యున్నవారికి పనిలేకుండ నయ్యెననియు, అధ్యక్షునికి విన్నవించుకొనిరి. ఈ విషయమున ఆడి కూలివాండ్రపై సానుభూతిగరపరచి అధికారులు కంట్రాక్టరును తొలగింతురు గాక!

గత హర్తాలులో చేరియుండిన వారికి ప్రత్యేక నగదు రూపకబోనసు నివ్వకుండుట మరియొక విషయము. దీనిగూర్చి కూడ అధికారులు సానుభూతితో నాలోచించెదరుగాక!

ఈ సంఘము దినదినాభివృద్ధినొందుచుండుటయు అధికారులతో సత్సంబంధ మేర్పడుటయు, సంతోషావహము. సర్ అక్బరుహైద్రీ సర్ రెజినాల్డు గ్లాన్సి, లాయుడుజోన్సుగారలు గల రైల్వేబోర్డు కార్మికుల ఇబ్బందులను తొలగించి వారిని సంతృప్తి పరచునని నమ్ముచున్నాము.

తుపాకి కాల్పులు

జిల్లా [illegible] గ్రామవాసులు [illegible] తేదినాడు రెండు సంవత్సరముల క్రిందట హత్య గావింపబడిన [illegible] సంస్మరణార్థము సమావేశము కాగా పోలీసువారు వెడలిపొమ్మనిరి. అందుచే వారు రాళ్లు రువ్విరి. పోలీసులు తుపాకులు కాల్పగా [illegible] మరణించిరి [illegible] ప్రాణాపాయస్థితిలో నున్నారు.

చెన్నపురియందు లాఠీ ప్రయోగము

[illegible] దేవరాజముదలి వీధిలో [illegible] వాలంటీరులు విదేశవస్త్ర [illegible] పికెటింగు చేసిరి. పోలీసువారు [illegible] పోలీసులు [illegible] వాలంటీరులు [illegible] పికెటింగు [illegible] పోలీసు [illegible] పోలీసు [illegible] పికెటింగు చేయుచున్న వాలంటీరులను [illegible] వాలంటీరుల [illegible] పికెటింగు [illegible] పోలీసువారు లాఠీ ప్రయోగము [illegible] పోలీసులు [illegible]

ద్వారకనాథు గారి అరెస్టు

శ్రీయుత ద్వారకనాథు [illegible] గారు [illegible] ప్రకారము [illegible] తేదిన అరెస్టు చేయబడిరి.

గాంధీగారి విడుదల?

సత్యాగ్రహవార్తలు

శిక్షల రద్దుచేయుట

క్రిమినలు లా సవరణ చట్టముక్రింద శిక్షింపబడినవారిలో పలశిక్షితులకు బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తియు, న్యాయమూర్తి మర్ఫీ గారును తమపూర్వ నిర్ణయము ప్రకారము శిక్షలరద్దు చేసి విడుదల కాజ్ఞ నొసగిరి

నీలకంఠ దాసుగారికి శిక్ష

కటకమునందు పూర్వపు శాసనసభా సభ్యులుగనున్నట్టి పండిత నీలకంఠ దాసుగారికి ౧౪౪ సెక్షను ఉత్తరువు నుల్లంఘించి ఉపన్యాస మొసగినందున ఈనెల ౨౦ తేదిన ఒకనెల విడిశిక్ష విధింపబడెను

కంగ్రా మేలా అరెస్టులు

మీ జబ్బల్పూరు నందు పన్నుల నిరాకరణోద్యమ సందర్భమున ఈ నెల ౨౦ తేదిన ముగ్గురు అరెస్టుచేయబడిరి పోలీసులు రావొలి ఆశ్రమమును ముట్టడించి చతుర్భుజ రాయోగారిని అరెస్టుచేసిరి పోలీసు సుపరింటెండెంటు ౫౦ మంది జవానులతో టిగా ఆశ్రమముపై దండెత్తి చరాస్తినంతను తీసికొనిపోయెను. కంగ్రా మేలా అరెస్టులు ఈనెల ౨౦ తేది వరకు ౧౨౨ కు పైగా మించినవి

ప్రకాశ నారాయణగారికి శిక్ష

అలహాబాదు నగరమునందలి "ప్రతాప్" పత్రికా సంపాదకులగు ప్రకాశ నారాయణ శిరోమణిగారికి ౬ నెలల కఠినశిక్షయు, రు ౬౦౦ ల జుర్మానాయు విధింపబడెను

లాహోరు శిక్షలు

జవాహర్ దినోత్సవమున అక్రమ సమావేశమందు పాల్గొనిరని అరెస్టు చేయబడిన ౧౨ గురు పంజాబు కాంగ్రెసు నాయకులకు రెండు నెలల ౧౫ రోజులు మొదలుకొని ౬ నెలల వరకు శిక్షలు విధింపబడెను. వీరిలో పండిత కె. సంతానం, లాలా దునీ చందుగార్లకు చెరి రెండు నెలల ౧౫ రోజులు విడిశిక్ష "ఏ" తరగతి ప్రకాశ దేవుగారికి ౬ నెలలశిక్ష "సి" తరగతి మిగిలిన వారందరికిని రు ౫౦ జుర్మానా విధింపబడెను చెల్లించనిచో మరిరెండు వారముల విడిశిక్ష

కొన్నిమదవ ఆర్డినెన్సు అమలు

కాంటాయి, తుమ్లుకు (మిద్నాపూరు) సబుడివిజన్లలయందు ౧౨ గృహములు ప్రభుత్వ వశము చేసికొనబడెను. ఈ గృహములలో నుండువారికి గల ఆస్తినంతయు తీసికొని లేచిపోవుట కాజ్ఞాపించబడినది. లేనిచో వారు అక్రమ ప్రవేశకులుగ పరిగణింపబడి వారి చరాస్తి జప్తుకొనబడును ఇంక మరికొందరు పోలీసు యుద్యోగులు నుంచబడిరి

రాజకీయ ఖైదీల విడుదల

రాజకీయఖైదీల విడుదలనుగూర్చి రాజ ప్రతినిధిగారు ఆలోచించుచున్నారట.

రాజప్రతినిధి ఉపన్యాసము

ఇర్విన్ ప్రభువు భారతశాసన సభను ప్రారంభించుచు గాంధీ మహాత్ముని ఆధ్యాత్మికశక్తిని కొనియాడిరి కాంగ్రెసువారు సత్యాగ్రహోద్యమమును నిలిపి వేయవలయునని తెలిపిరి నిర్బంధ శాసనముల సమర్థించిరి

మధ్యరాష్ట్రముల శాసనసభ

మధ్యరాష్ట్రముల శాసనసభయందు రాజకీయ ఖైదీల విడుదలచేయు తీర్మానము వాదింపబడెను

అ. భా. హింసా నివారక సభ

శ్రీరంగమునందు డిసెంబరు నెలలో జరిగిన అ. భా. హింసా నివారక మహాసభయందు ఆలయములందు బాలుర పోట్లాటలు పశువుల బలులు మొదలగునవి నిషేధించవలెనని తీర్మానించిరి. స్వదేశప్రభుత్వములు శాసనము చేయవలెనని తీర్మానింపబడెను

సుభాష చంద్రబోసు గారి శిక్ష

బెంగాలు రాష్ట్రీయ కాంగ్రెసు కలకత్తా కార్పొరేషను అధ్యక్షులును అగు సుభాష చంద్రబోసుగారికి ఇంతకు పూర్వము రెండు వారముల శిక్ష విధింపబడినది వీరికి ౧౪౪ సెక్షను ప్రకారము మహానాలోకించకూడదని ఉత్తరువు జారీచేయబడెను వారి యుత్తరువును ఉల్లంఘించుట శిక్ష విధింపబడెను. వీరిని అలీపూరు (కలకత్తా) సెంట్రలు జైలులో నుంచిరి ౨౫ వ తేదిన కలకత్తానగరములో హర్తాళ్ జరుపబడినందున కలకత్తా కార్పొరేషను వారి గౌరవార్థము మూయబడెను. హర్తాళు జరుపుటకు ప్రోత్సహించుచున్న వాలంటీరులు అరెస్టుచేయబడిరి

౧౧ వ ఆర్డినెన్సు

మధ్యరాష్ట్రములోని నాగపూరు, అకోలా బుల్డానా జిల్లాలయందు అక్రమ ప్రోత్సాహపు శాసనము అమలులో నుంచబడినది

మదరాసులో పికెటింగు

ఈనెల ౨౧ తేదిన ఆంధ్ర రాష్ట్రకాంగ్రెసు సంఘ కార్యనిర్వాహక సభ్యుడగు నాగరాజురావుగారి నాయకత్వమున ౫ గురు వాలంటీరులు గిడ్డంగి వీధియందు విదేశవస్త్ర దుకాణముల వద్ద పికెటింగు చేసిరి ౫౦ మంది పోలీసులను, అసిస్టెంటు కమిషనరును, అచటకేతెంచిరి వాలంటీరులను చెదిరిపోవుటకై చెప్పిరి వారట్లు చేయుట కిష్టపడక

గాంధిగారు విడుదల చేయబడుదురా?

భారతశాసన సభ లాబీవదంతులు

రాజప్రతినిధియగు ఇర్విన్ ప్రభువు గాంధిమహాత్ముని ను వర్కింగు కమిటి సభ్యులగు కాంగ్రెసునాయకులను ప్రభావాత్మక ప్రకటనపై అభిప్రాయము గైకొనుటకు విడుదల చేయుటకై తలచుచున్నట్లు భారతశాసన సభా సభ్యులనుకొనుచున్నారు

లుకానందున పోలీసు అధికారి లాఠీ ప్రయోగించుటకాజ్ఞాపించెను అంతవారు వాలంటీరులను చాల క్రూరముగ కొట్టిరి వీరికి బలముగు దెబ్బలు తగిలెనని తెలియుచున్నది పోలీసువారి చర్యకసమ్మతి దెలుపుటకుగాను గిడ్డంగి వీధిలోని చాల దుకాణములు మూసివేయ బడెను

సంక్రాంతి భోగిపండుగ రోజున పికెటింగు చేసినందున అరెస్టుచేయబడిన అంజలి లక్ష్మమ్మ ఎస్ శకుంతలాదేవి గార్లకును, మరి అయిదుగురు వాలంటీరులకును, ఆరేసి నెలల శిక్ష విధింపబడెను

బొంబాయి కాంగ్రెసు కార్యాలయముపై దాడి

జనవరి ౨౧ వ తేదిరాత్రి బజారువీధిలోనున్న కాంగ్రెసు కార్యాలయమును పోలీసువారు సోదాచేసి ౧౩ గురిని అరెస్టు చేసిరి

పెషావరు అరెస్టులు

విదేశవస్త్ర వ్యాపారులు లోగచేసిన ప్రతిజ్ఞప్రకారము నడువనందున చర్సద్దా వాలంటీరులు జనవరి ౨౦ తేదిన దుకాణములవద్ద పికెటింగుచేసిరి ఇందుచే అన్ని దుకాణములు మూయబడెను. ౭గురు వలంటీరుల అరెస్టు చేయబడిరి

అక్రమ సంఘము

మదరాసు ప్రభుత్వమువారు ఫోర్టుసెంటు జార్జిగజెటునందు తమిళనాడు కార్యసంఘమును, నగరబహిష్కార సంఘమును అక్రమసంఘములుగా ప్రకటించిరి

ఖరగు బహాదురు సింగు

ఖరగు బహాదురు సింగుగారికి జవాహర్ దినోత్సవ ప్రయత్నములు చేసినందున ౫ నెలలకఠినశిక్షయు, రు ౨౫౦ ల జుర్మానాయు విధింపబడెను జుర్మానా చెల్లించనిచో ఒకనెల పదిహేనురోజుల శిక్షవిధింపబడెను

కాంగ్రెసు కార్యనిర్వాహక సభ

ఈ సభ రాజేంద్రప్రసాదు గారి యాధ్యక్ష్యమున అలహాబాదులో ఈనెల ౨౧ వ తేది నాటి మధ్యాహ్నము సమావేశమైనది. ఇందు పండిత మాలవ్యా, షేర్వాని, డా సయ్యదుమహమ్మదు, కే. ఎం. మున్షిగారలు పాల్గొనిరి ఆహ్వానితులుగా నున్నందున పండిత మోతిలాలు నెహ్రూగారు రా జాలకపోయిరి

రాజప్రతినిధి ప్రధాన మంత్రిగారి ప్రకటన గురించిన తీర్మానము మహమ్మదలీ సాహెబుగారిచే తెలుపబడిన సమాధానము ఆమోదింపబడెను. ప్రధానమంత్రిగారి ప్రకటనను గురించిన తీర్మానము పూర్వముకంటె ప్రస్ఫుటమైన స్పష్టమైన ప్రకటన చేయవలెనని ప్రభుత్వమును కోరుచున్నారు అయినను దేశీయులు కాంగ్రెసు కార్యక్రమము నాచరించు యుండుట మంచిదని కోరుచున్నారు

ఫెడరల్ విధానము

(మామిడిపూడి వెంకటరమణయ్యగారు ఎం. ఏ.)

౨

ఫెడరల్ విధానము యొక్క లక్షణములు

ఇట్టి "ఏకైక" (Unitary) ప్రభుత్వమును గూర్చి "ఫెడరల్" లేక "ద్వంద్వ" ప్రభుత్వమును స్థాపించుట కిప్పుడు ప్రయత్నములు జరుగుచున్నవి! ఈ ప్రయత్నములు సఫలములైనయెడల రాష్ట్ర ప్రభుత్వములకును కేంద్ర ప్రభుత్వమునకును గల సంబంధము మారిపోవును. ఈ మార్పు యొక్క స్వరూపమును, దానివలన రాగల మరికొన్ని మార్పులను మనము తెలిసికొనవలెను.

౧. ఇప్పటివలెనే ఫెడరల్ విధానమందు గూడ రాజకీయ విషయములు రాష్ట్రవిషయములనియు కేంద్ర విషయములనియు విభజింపబడును. కాని ఈ విభజనము చేయువారు కేంద్ర ప్రభుత్వమువారు కారు. పార్లమెంటువారు చేయు చట్టమందే ఈవిభజన నిర్ధారణ చేయబడును, ఒకపర్యాయము నిర్ణయింపబడిన విభజనము మార్చుటకు పార్లమెంటుకేకాని కేంద్రప్రభుత్వమున కధికార ముండదు. రాష్ట్రవిషయములందు రాష్ట్ర ప్రభుత్వములు కేంద్ర ప్రభుత్వమునకు లోబడక సర్వస్వాతంత్ర్యము కలవై యుండును. పార్లమెంటువారు చేసిన చట్టమునకేగాని రాష్ట్ర ప్రభుత్వములవారిపై అధికారము కలదియగును కేంద్ర ప్రభుత్వపు అంగీకారమును పొంది రాష్ట్ర విషయములను గురించి చట్టముల చేయు ఆవశ్యకత రాష్ట్ర ప్రభుత్వముల కుండదు. కావున ఫెడరల్ విధానములో ప్రతిరాష్ట్ర ప్రభుత్వమునకున్ను (అనగ రాష్ట్ర) విషయములందు స్వతంత్రతయుకలది యగును, రాష్ట్రవిషయములగు భూమిశిస్తు, కోర్టులు, పోలీసు, మొదలగువాటిని గురించి వారేట్టి చట్టములు చేసినను కేంద్ర ప్రభుత్వమువారు "ఏల అట్లు చేసితిరి?" అని అడుగుటకు గాని, ఆ చట్టములను రద్దుచేయుటకుగాని వీలుండదు

(౨) దీనినిబట్టి బ్రిటిషు ఇండియాలోని ప్రజల స్థితియందుకూడ ఒకమార్పు కలుగును. ప్రస్తుతము మనదేశమున కేంద్రప్రభుత్వమొక్కటియే స్వతంత్ర ప్రభుత్వము. రాష్ట్ర ప్రభుత్వములు దాని ననుసరించుచుండును నాళ్లు కావున నిజముగ మనమెల్లరము ఒక స్వతంత్ర ప్రభుత్వమునకే లోబడియున్నాము. ఫెడరల్ విధానమందు మనపై రెండు స్వతంత్ర ప్రభుత్వములేర్పడును, కొన్నివిషయములందు మన రాష్ట్ర ప్రభుత్వమునకును కొన్నిటియందు కేంద్ర ప్రభుత్వమునకును లోబడవలసినవార మగుదుము.

౩ ప్రస్తుతము కేంద్రప్రభుత్వమువారేదైన ఒక విషయమునుగురించి చట్టముచేసిన యెడల ఆవిషయము రాష్ట్ర ప్రభుత్వమునకు సంబంధించినదను అనుమానము కలవారు ఆచట్టము క్రమమైనది కాదనియు, దానిని చేయుటకు కేంద్ర ప్రభుత్వమువారి కధికారము లేదనియు వాదించుటకు వీలులేదు. కేంద్రప్రభుత్వమువారు చేయు చట్టములన్నియు క్రమమైనవనియే మన మెంచుకొనవలసియున్నది. వాటి నన్నిటిని మనమనుసరించి నడుచుకొనవలెను. ఫెడరల్ విధానమున ఇట్టి స్థితియుండదు. రాష్ట్రవిషయములను గురించి కేంద్ర ప్రభుత్వమువారేదైన చట్టముగావించిరని మనము తోచినపుడు అది క్రమమైనచట్టము కాదని మనము దానిని ఉల్లంఘించవచ్చును. అట్లే రాష్ట్రప్రభుత్వము కేంద్రవిషయమును గురించి ఏదైన చట్టము గావించినపుడు అది అక్రమమని మనము దాని నుల్లంఘింపవచ్చును. దేశమందు స్వతంత్ర ప్రభుత్వములు రెండు ఉండుటవలన ఇట్టి సంశయములను విమర్శించుటకు న్యాయస్థాన మేర్పడును

౪ కేంద్రప్రభుత్వమువారు గాని, రాష్ట్ర ప్రభుత్వమువారుగాని చేసిన చట్టములు అక్రమములని ఎవరికైన తోచినపుడు అంతమాత్రమున వారు దాని నుల్లంఘించుటయేనా? అవి నిజముగ అక్రమమైనవా? అని నిర్ణయించు అధికార మెవరికైన నుండవలదా? అను సంశయము కొందరికి కలుగవచ్చును. ఈ కారణమువలననే ఫెడరల్ విధానమున మనదేశమందు ఉన్నత న్యాయస్థాన మొకటి ఏర్పాటు చేయబడుచున్నది. ప్రభుత్వములవారు చేయు చట్టములు క్రమములా అక్రమములా అను వాదమును పరిష్కరించుటయే ఈ న్యాయస్థానము యొక్క ముఖ్యకర్తవ్యము. ప్రస్తుతకాలమున అట్టి న్యాయస్థానము మనదేశమందు లేదు. ఏకైకవిధాన మందు (Unitary State) అట్టిదాని యావశ్యకత లేదు.

కనుక (౧) రాష్ట్రవిషయములు రాష్ట్రమనియు కేంద్రవిషయములు కేంద్రమనియు విస్పష్టముగ విభజింపబడుట (౨) రాష్ట్రవిషయములందు కేంద్రప్రభుత్వమునకు లోబడక రాష్ట్ర ప్రభుత్వములు పరిపూర్ణ స్వాతంత్ర్యము కలిగియుండుట [౩] చట్టములు క్రమమైనవా కావా యను వివాదము సంభవించినపుడు అట్టి వివాదములను పరిష్కరించుటకు ఉన్నత న్యాయస్థానమొకటి యుండుట — ఈ మూడును ఫెడరల్ విధానమునకు ముఖ్యలక్షణములని స్పష్టమగుచున్నది

ఫెడరల్ విధానమును వరించుటకు కారణములు

తీవ్రముగు రాజకీయాందోళన మునేక సంవత్సరముల నుండి మనదేశమున జరుగుచుండినను ఇంతవరకు విశేషముగ చర్చింపబడని యీ ఫెడరల్ విధానము ఇప్పుడింతటి ప్రాముఖ్యమును వహించుటకు కారణములెవ్వి? ఇందువలన కలుగు ప్రయోజనమెద్ది? అని కొందరడుగవచ్చును. వారికి సమాధానము చెప్పవలసియున్నది.

మనమిప్పుడు కోరుచుండునది స్వరాజ్యము. స్వరాజ్యమనగా ప్రజలకు లోబడిన రాజ్యము. అనగా ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధులు దేశము పాలించుచు రాష్ట్ర ప్రభుత్వమున గవర్నరును కేంద్రప్రభుత్వమున గవర్నరు జనరలును ఇంగ్లండునుండి వచ్చినను నిజమైన అధికారము వారి చేతనుండక వారి మంత్రులయందుండును. ఈ మంత్రులెల్లరు ప్రజా ప్రతినిధులై యుండుటచే అంగా పరిపాలనాధికారమంతయు ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధులయందుండును. స్వరాజ్యముయొక్క ప్రధాన లక్షణమిదియే

కాని యట్టి పరిపూర్ణస్వరాజ్యమునకింకను మన మర్హులముకామనియు మనము ఎన్నుకొను ప్రతినిధుల కెన్నుకొనుటకు తెలివితేటలు సామాన్యప్రజలకు లేవనియు పక్షపాతబుద్ధిలేక శక్తిసామర్థ్యములతో దేశమునంతయు పాలించగల ప్రతినిధులు ప్రస్తుతము దేశమందు లేరనియు కొందరి అభిప్రాయము. పరిపాలన భారమునంతయు భరింపగలము మనవారికిని ఎంతమాత్రము ప్రజా ప్రతినిధులు దానిని భరింపజాలరని వాదించువారికిని సామరస్యము కుదురుట ఎట్లు? ఈ రెండు పక్షములవారికి కొక రాజీ కుదిరినది. కాని దేశములోని రాజకీయాందోళనమును దానివలన కలుగుచుండు కష్టనష్టములును తొలగజాలవు ఫెడరలు విధానమువలన అట్టి రాజీ కుదురునని కొందరి అభిప్రాయము దీనిమూలమున ప్రజలయందు కొంత శాంతి కలుగవచ్చునని వీరినమ్మకము

స్వరాజ్యము కావలయునను వారిని ఫెడరలు విధానమెట్లు తృప్తిపరుప గలదు? అను సంశయము కొందరికి కలుగవచ్చును తృప్తిపరుపగలదని అంగీకరించువారందరు ఈ క్రిందివిధముగా వాదించుచున్నారు దేశమునంతయు పాలించుట సామాన్యమైనది కాదు దేశసంరక్షణ సైన్యముల నేర్పరచుట విదేశములతో నేర్పరచుకొను వ్యవహారములు గావించుట మొదలగు కేంద్ర విషయములను చక్కగా నిర్వహించుటకు తగిన సమర్థులు నేడు మనయందు లేరు. ఈ పనులు చేయుటకెంతో అనుభవము కావలెను కావున కేంద్రవిషయములందు ప్రజా ప్రభుత్వమిప్పటి స్థితిలో అనుమోదయోగ్యము. అక్కడ నిరంకుశాధికారము ఉండవలసినది కాని రాష్ట్రవిషయములట్లు కావు. ఎవి అంతకష్టమైనవి కావు ఆ విషయములను సమర్థించుకొనుటలో ఏవైనకొన్ని పొరపాట్లు జరిగినను దానిమూలమున విశేషముగ ముప్పు రాజాలదు. కొంత నష్టమైనను కలిగినను సక్కబెట్టుకొనుటకు వీలుండునుకావున రాష్ట్రప్రభుత్వములను కేంద్రప్రభుత్వమునుండి చాలవరకు వేరుచేసి ప్రతిరాష్ట్రమునకు స్వతంత్ర ప్రభుత్వమును కల్పించినయెడల ప్రజాపరిపాలనము నిచ్చుటకు సమ్మతించని వాదించువారి ఆశయములు కొంత వరకైన నెరవేరగలవు ప్రతిరాష్ట్రమునందును ప్రజాప్రతినిధులతో గూడిన స్వతంత్రప్రభుత్వములను స్థాపించవచ్చును వీటిని నడుపుటయందు ప్రజలు తమ తెలివితేటలను మానిరూపించు కాలక్రమమున కేంద్రప్రభుత్వమునుకూడ ప్రజల అధీనము చేయవచ్చును

ఫెడరల్ విధానముండినగాని రాష్ట్రములకు స్వాతంత్ర్యము రాజాలదు. రాష్ట్రవిషయములందు మనము స్వరాజ్యమును స్థాపించినగాని దేశమున శాంతి నెలకొనజాలదు. ఇప్పటివలె, ఏకైక (Unitary) విధానముండే రాష్ట్రములలో స్వరాజ్యమును స్థాపింపకూడదా యనిన అట్లు చేయుటకు వీలులేదనియే చెప్పవలసియున్నది. ప్రజాప్రతినిధులతో గూడిన రాష్ట్రప్రభుత్వమును నిరంకుశాధికారము గల కేంద్రప్రభుత్వమునకు లోబడునట్లు చేసినయెడల ఈ రెండుప్రభుత్వములకు నెల్లప్పుడును కలహములు కలుగుచుండును వానియొక్క దృక్పథము వేరువేరగుటయే దీనికి కారణము ప్రజాప్రతినిధులుగల రాష్ట్ర ప్రభుత్వములు నిరంకుశాధికారియగు కేంద్రప్రభుత్వమునకెన్నడు లోబడజాలవు లోబడుటచే వారి స్వాతంత్ర్యమునకు భంగము కలుగుటయే కావున ప్రజాస్వామికమగు రాష్ట్ర ప్రభుత్వములను కేంద్రప్రభుత్వముతో సంబంధము లేకుండ స్వతంత్రాధికారము కలవానినిగ మార్చుటయే మంచిది ఇదియేకదా ఫెడరల్ విధానము.

రాష్ట్రములందేకాక కేంద్రమునందుకూడ ప్రజా ప్రభుత్వమును నిర్వహించుటకు మనదేశములోని వారికి సామర్థ్యమున్నదను విశ్వాసముగలవారు ఫెడరల్ విధానము నంగీకరించవచ్చును. అట్టివిశ్వాసము లేనివారు మనలో అనేకులున్నారు. ఆంగ్లేయులు నెవ్వరికిని అట్టివిశ్వాసము లేదు. కావున వారందరికి ఫెడరల్ విధానము శరణ్యమైనది. కొన్నిమూలముల "సోపానవాదము" (Thoery of Gradualstages) అనుచున్నది మొదట రాష్ట్ర ప్రభుత్వమును స్వరాజ్యసాధనకు ఈ శంకను ప్రార్థించి ఇందువలన ఫెడరల్ విధాన మంగీకరించవలెను

వివిధవార్తలు

మాలవ్యాగారి ఆరోగ్యము

పండిత మాలవ్యాగారి ఆరోగ్యము కుదురుచున్నది వారు తిరిగి తమ పనులను యథావిధిని జూచుకొనుటకు నెలకొలది విశ్రాంతి అవసరమని వైద్యులు అభిప్రాయపడుచున్నారు

మహమ్మదలీ సా|| కళేబరము

మౌలానా మహమ్మదలీ సా|| కళేబరము పోర్టుసయీదులో ఈనెల ౨౨వ తేదివాడు ఊరేగింపబడెను పోలీసు వారు శవమును తమ భుజములమీద మోసిరి శవము ఆనాడే పలస్తీనా మార్గముగా జెరూసలేము కొనిపోబడెను

మహాత్ముని విడుదల చేయవలయును

శ్రీమతి విద్యాగౌరి రమణాబాయిగారు ప్రధానామాత్యుని ప్రకటన మంచి అవకాశములకు తావిచ్చుచున్నందున భారత స్త్రీసంఘ పక్షమున వారిని అభినందించుచున్నామనియు గాంధీమహాత్ముని జవాహర్లాలు నెహ్రూగారిని వెంటనే విడుదల చేయవలయునియు ప్రధానమంత్రికి తంతి నంపిరి

ప్రతినిధుల వీడ్కోలు

రౌండుటేబిలు ప్రతినిధులలో చాల మంది ఈనెల ౨౨వ తేదివాడు, వైస్రాయి ఆఫ్ ఇండియా" అను స్టీమరులో బయలుదేరిరి వీరిని ప్రధానమంత్రియు ఇతర బ్రిటిషు ప్రముఖులును, వీడ్కొలిపిరి

పటేలుగారి అభిప్రాయము

పండిత విఠలభాయి పటేలుగారు ప్రధానమంత్రి ప్రకటనగూర్చి తమ అభిప్రాయము నిట్లు వెల్లడించిరి —

"ప్రధానమంత్రి ప్రకటనలో యుద్ధమావృతే గలవు గాని శుద్ధజలము లేదు దీనిని కాంగ్రెసువారెవ్వరు నామోదించరు ఫెడరలు పద్ధతి కేవలము నూతనమైనది, ఇదియే తుదిపలుకులకుచో సహాయనిరాకరణోద్యమము కలుగజాలదు ఉద్యమమే సాగవలసి యుండును"

రాజకీయ ఖైదీల విడుదల

స్థానిక ప్రభుత్వపు ఉత్తరువననుసరించి ౧౩౭ గురు రాజకీయ ఖైదీలు నాగపూరు జైలునుండి విడుదల గావింపబడిరి.

నారిమన్‌గారి అభిప్రాయము

ప్రధాన మంత్రి ప్రకటనము పై నారిమన్‌గారిట్లు సెలవిచ్చిరి —

చాల దినములనుండి మనము నిరంకుశాధికారమునకు లొంగియుండుట కలవాటు పడియున్నాము. గాంధీ జవాహర్లాలు మొదలగు నాయకులు జైలులో నున్నంతవరకు కాంగ్రెసు సామాజికులు కాంగ్రెసు సంఘములకు తమ అభిప్రాయమును ప్రకటింపజాలరు కావున వారి విడుదలైన తరువాత వారి అభిప్రాయమును తెలిసికొనవలెను. ఎరవాడ జైలునకు వారు వెళ్లి రావచ్చును. మహాత్ముడొక్కడే నిజమైన ప్రతినిధి

ఈ ఫెడరల్ విధానము ఇప్పుడింతటి ప్రాముఖ్యమును వహించుటకు మరియొక గొప్ప కారణమున్నది ఈ విధానము మూలమున స్వదేశ సంస్థానములకును బ్రిటిషు ఇండియాకును గల సంబంధము ఒకపరచవచ్చుననియు భరత ఖండమునకంతకు కాలక్రమమున ఒకే ప్రభుత్వము స్థాపించుటకు వీలగుననియు కొందరి అభిప్రాయము. కావున స్వదేశసంస్థానాధీశులు, వారికిని ఆంగ్లేయ పాలనకు లోబడిన మనకును గల సంబంధమును ఒకపరచ నెంచువారందరు ఫెడరల్ విధానమును వరించుట సంభవించినది

మైసూరు హైదరాబాదు బరోడా మొదలగు సంస్థానములు మద్రాసు బొంబాయి మొదలగు రాష్ట్రములవలెనే మన మాతృదేశమగు భరతఖండమందలి భాగములే. ఆయినప్పటికిని రాజకీయ విషయములందు సంస్థానాధిపతులును ఆంగ్లేయ రాష్ట్రములలోని వారును ఒకచోట కలసి తమ కష్టసుఖములను గురించి ఆలోచించుకొనుటకు కొంత మివ్వడు లేదు మనము కోరునది రాష్ట్రములయొక్క శ్రేయస్సు మాత్రమే కాదు భరతఖండమంతటియొక్క శ్రేయస్సును కోరువారము. అట్లే స్వదేశసంస్థానములోని వారుకూడ దేశమంతటియొక్క యోగక్షేమములను కోరవలసియున్నది. ఆంగ్లేయ రాష్ట్రములయొక్క ఐశ్వర్యమే మన ఆదర్శమైనయెడల సంస్థానములతోటి సంబంధము లేని యొక్క క్షేత్రము పోయినట్లు సంస్థానములయొక్క శ్రేయము మాత్రమే వారు కోరినవారైనయెడల రాష్ట్రములలోనివారితో వారికి సంబంధ మక్కరలేకపోవును. ఇప్పటివరకు వారును మనమును వేరువేరు లోకములలో నున్నట్లు చరించుచుంటిమి ఇప్పుడట్లుగాక వారును మనమును ఒకతల్లి బిడ్డలమను భావము సంకురించియున్నది. ఈ భావమును బలపరచుటకే ఫెడరల్ విధానముకంటె మరియొక సాధనము (శ్రీభారతి)

విద్యార్థుల కర్తవ్యము

కట్టమంచి రామలింగారెడ్డిగారి ప్రబోధము

విద్యార్థులు రాజకీయరంగములో ప్రవేశింపవలయును. అనుభవమైన సాంఘిక వ్యవహారజ్ఞానములేకయె కేవలము గురుకులాశ్రమ వాసులై పుస్తకములను వల్లెవేయువాని జీవితము కపట నాటకమై వ్యర్థమగును

భారతదేశపు విద్యార్థులు విద్య ముగించగనే ఉద్యోగములకై పాకులాడుదురు కాని దేశాభ్యుదయమునకై పాటుపడరు

భారత దేశము బ్రిటిషు సామ్రాజ్యములో చేరియుండుటయే మంచిది.

అలహాబాదులో ఈ నెల ౧౭ వ తేదిన జరిగిన సంయుక్త రాష్ట్రముల విద్యార్థి మహాసభయందు చదువుటకై శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారు చిత్తూరు నుండి అధ్యక్షోపన్యాసము పంపిరి. దానినుండి ముఖ్య భాగములు దిగువ ముద్రితములు —

విద్యార్థులకు క్రమశిక్షణయును, బోధించుట సర్వసాధారణమై యున్నది. కాని యీ క్రమశిక్షణము తదితరులకు గూడ అవసరమై యున్నది. క్రమశిక్షణ మెంతగా కనగా, మనయందుగల శక్తిసామర్థ్యములను అత్యంత ప్రభావముగ వెల్లడించుటకు తగిన సంఘమ్మునకుగూడ క్రమశిక్షణముల్ల నే స్వీయ సామర్థ్య ప్రభావము [illegible] కాని అట్టి క్రమశిక్షణముల్ల స్వాతంత్ర్య [illegible] స్తంభించి శుష్కించగూడదు కాబట్టి అట్టిదానికి విస్తృతిం జేయు నట్టి క్రమశిక్షణ [illegible] పడవలసియే యుండును.

మీరు భయపడవద్దు. ఈ దేహము నశించిన [illegible] బాధల కన్నింటికిని గురియగు మేమే పరమహంసకత్వమని మీరు భావించవద్దు. సదర్శనము లేకుండ, అనేక సద్భావములు ఉండవచ్చును. ఒక్కొక్కప్పుడు సదాచరణ యుండుటయు, విస్పష్టమైన విషయ [illegible] భావములు [illegible] స్సులో లేకపోవచ్చును. సర్వసాధారణములవగా నెట్టివో విశదించి చెప్పవచ్చును. కాని, ధైర్య సాహసములు లేకపోవచ్చును. కాని, కొందరు జనులు సహజసిద్ధముగా ధైర్యవంతులై యుందురు. కాని ధైర్యము గూర్చి [illegible] మును [illegible] గురియగుచుండవచ్చును. దశకొక్కమూడ ఇట్టిదే [illegible] దేశభక్తి [illegible] రాజకీయ [illegible] ప్రపంచ ప్రజాభ్యుదయ [illegible] రాజ్యాంగ క్షేత్రమును విడిగా దేశభక్తి అయియుండవలెను. బుద్ధిబలముకన్న ఆత్మబలము ఎక్కువైనది. ఆత్మ బలము గొప్పదో నేను నిర్వచింపజాలను. అట్టి బలము కియారూపముగా నున్నప్పుడే మనకు గోచరమగును.

తాము ఇతరులకంటె ఎక్కువ [illegible] గర్వించు [illegible] సామర్థ్యములు [illegible] స్వతంత్రముగా, మన విశ్వవిద్యాలయ పట్టభద్రులయందుగాని విద్యార్థులయందు గాని కలదా! కేవలము అహంభావముల్లనే అధికులమని తలంచుచున్నారా! తమ శరీర సౌందర్యమును జూచుకొని గర్వించెడువారి వలెనే తమ మేధాశక్తుల జూచుకొని గర్వించువారు కూడ గలరు. దేహపోషణ గర్వమువల్ల దేహపొందర్యము వృద్ధియొనర్చుకొనుట సంభవించును కాని బుద్ధిపోషణ గర్వమువల్ల ధీసామర్థ్యము సన్నగిల్లును — మీ [illegible] ఆనర్థదాయకమగును.

స్కూలులు కాలేజీలు విద్యావిధానముయొక్క ప్రధాన ప్రయోజనమేమనగా విద్యార్థిని జీవితావసరములకును కళాశాల విద్యాభ్యాసమునకును తయారుచేయుటయే. కాబట్టి స్కూలు ఫైనలు విద్యపూర్తిజేసిన విద్యార్థులు పై చెప్పిన సిద్ధాంతమునకు భంగము వాటిల్లకుండ జీవిత రంగములోనికి దిగవచ్చును. ఆ జీవిత రంగమందలి యంతర్భాగమే రాజకీయరంగమగుటచే రాజకీయ రంగములోకూడ ప్రవేశింపవచ్చును, కాబట్టి అట్టి విద్యార్థులు ప్రపంచవ్యవహారములలోనికి దిగవలసివచ్చుట రాజకీయములలో ప్రవేశించుట కెట్టి యభ్యంతరమును ఎవరు చెప్పజాలరు. కాబట్టి ఇక కళాశాలల విద్యార్థులసంగతియే ఆలోచించవలసి యున్నది. విద్యాభ్యాసము చేయుచున్న విద్యార్థులు రాజకీయములలో [illegible] కలుగజేసికొనవచ్చునా?

రాజకీయములను విసర్జించుట కూడ యొక విధమైన రాజకీయపక్షము కాదా? తటస్థముగా నుండిన ప్రతివాదులు [illegible] కనుక ప్రతి [illegible] ఏదో యొక పక్షము వహించవలెను. లేనిచో అట్టివాడు పిరికివాడగును అని సొలోమాను అనెడి సిరిశో [illegible] శాసించి యుండెను.

[illegible] రాజకీయ తంత్రములతో ముడిపడియున్నది. పరిశ్రమలు వ్యాపారము పన్నులు వగైరా అన్నివిషయములు రాజకీయములకు సంబంధించినవే. విద్యావిధానములు పట్టభద్రులకు లభించెడి యుద్యోగములు విశ్వవిద్యాలయాధికార స్వాతంత్ర్యము ఇవియన్నియు రాజ్యాంగ వ్యవహారములతో నిత్యసంబంధము కలిగియేయున్నవి. మన దేశములోని విద్య గుమాస్తాలను తయారుచేయు విద్యయని బన్నర్జీగారు ప్రభువుచెప్పియుండెను. కాబట్టి ఇట్టి విద్యకు రాజ్యాంగ విధానముతో సంబంధము లేకపోవునట్టు?

ఇక, విద్యార్థులు రాజకీయములతో జోక్యము కలిగియుండవచ్చునుగాని ప్రత్యక్ష కార్యభారము వహించకూడదని కొందరు వాదించెదరు. వీరి భావమేమనగా విద్యార్థులు రాజ్యాంగ శాస్త్రములగూర్చి తత్త్వజిజ్ఞాసమాత్రము చేయవచ్చును. నాలుగు సంవత్సరములు కళాశాలలో రాజ్యాంగ తంత్రశాస్త్రము చదువుచుండవచ్చును. ఆశాస్త్రసారమును మనసార గ్రోలవచ్చును. క్రియారూపముగా ఏమియు చేయవలసినది లేదు. మనము యెట్టువంటి యూహలు యూహించుకొనుచున్నను అభ్యంతరపరచువారుండరు. మనకు ఉహాస్వాతంత్ర్యమునైనను ఇచ్చియుంచుట గొప్పవిషయమే కాదా? కాని ఆ స్వాతంత్ర్యము కూడ లేనియెడల దేశాభిమానమునందే ఆసక్తి కలిగియున్నవాడు దేశద్రోహియని శాసించి శిక్షకూడ విధించియుండెడివారే. ఒక పరీక్ష నేను అడిగెదను. విద్యాశిక్షణము సత్ప్రవర్తనమేర్పరచుటకొరకేగదా. సత్ప్రవర్తన మనగా సత్కార్యాచరణమే కదా? విద్యార్థి ప్రసంగించియు పూర్తియగువరకును సత్కార్యాచరణ చేసే విద్యార్థి పూర్తికొనినయెడల సత్కార్యాచరణసాధనమెప్పుడు పూర్తియగును. మరణాంతము వరకు పూర్తికాదు [illegible], కాబోలు కనుక మరణకాలము నాటికి ఆ విద్యాశిక్షణము పూర్తియగును కాబోలు! వ్యవహార కార్యాచరణ లేకుండ వ్యవహారసూత్రములెట్లు బోధపడును? ఆచరణగాని అనుష్ఠానముగాని లేకుండ [illegible] జ్ఞానమెట్లు కలుగగలదు! మనము నేర్చుకొనెడి భావములు ధర్మసూత్రములు మనమే అనుష్ఠించనియెడల మనము నేర్చినవన్నియు శిథిలగతులు కావా? మన జీవితమొక కపట నాటకము కాదా? కాబట్టి యిట్టి అనుష్ఠానవిరహితమైన తత్త్వజిజ్ఞాస కలిగినయట్టి విద్యాశిక్షణమువల్ల సమగ్రమైన బుద్ధియేదైనను ఏర్పడజాలదు.

భారతదేశములోని విద్యార్థికి సర్వసాధారణముగా ప్రత్యక్ష వ్యవహారజ్ఞానము లేదని నేను చెప్పక తప్పదు. పుస్తకములంతయు చదివెడి విషయములెంతవరకు ఆచరణయోగ్యములు ఎంతవరకు వర్తమానకాలమున కనుగుణ్యములు అను విషయమును తెలిసికొనుటకై విద్యార్థి వర్తమానకాల వ్యవహారములను వ్యవహారకర్తలను స్వయముగా కలిసికొని ప్రత్యక్షముగా తెలిసికొనుచుండుట కవకాశముండవలెను. కనుక ప్రస్తుత రాజకీయ [illegible] ముఖాముఖిగా చూచి తెలిసికొనుచుండుట లెస్సవిద్యార్థులకు అనుభవజ్ఞానముకూడ కలుగజేయుటకై విశ్వవిద్యాలయాధికారులు ఏర్పాట్లు చేయవలెను.

అనుభవైక సాంఘిక వ్యవహారజ్ఞానము లేకయే కేవలము గురుకులాశ్రమవాసియై పుస్తకములనువల్లె వేయువాని జీవితము కపటనాటకమయి వ్యర్థమగును లేదా కేవలము మహాపరిపంచములోబడి ఉన్మాదియగును.

[illegible] సెలవుదినము లేటటువచ్చును. మీరందరును ముగ్గురు లేక నలుగురుచొప్పున జట్లుగా ఏర్పడి గ్రామాదులకు పోయి ఒక నెలరోజులు గాని 15 దినములుగాని అచటి జనులకు సాంఘిక విషయములను గూర్చియు ఆరోగ్య విషయములను గూర్చియు లౌక్య ధర్మములను గూర్చియు నుపన్యసించి చైతన్యము కలుగజేయవచ్చును. అట్లు చేయుటవల్ల జనసామాన్యమునకు మంచి జ్ఞానప్రబంధమును కలుగజేసినవారగుదురు మీరు మంచి ప్రపంచానుభవము సంపాదించినవారగుదురు. పుద్యపాన నిషేధ ప్రచారమునకు కూడ విద్యార్థులు చెయిదగిన పని [illegible] కాలేజి విద్యార్థులు చేయు గ్రామములలో ప్రవేశించలేదా చెందుమూడు గ్రామములను అందుబాటుగా నుండెడి కూడలి ప్రదేశములకు వెళ్లి సంకీర్తనము [illegible] సెలవుదినములు జ్ఞానబోధక విషయములను ఉపన్యసించి విశదీకరించుటవలన ౩ సంవత్సరముల కాలములో యీ విద్యార్థి బృందమంతయు ఎట్టి ప్రచారక సైన్య [illegible] మార్గగలరో ఒక్కమారు యూహించుకొనుడు.

[illegible] భారతదేశపు విద్యార్థులెప్పుడును విద్య ముగించగనే ఉద్యోగములకొరకై పాకులాడుచుందురు. [illegible] కేంబ్రిడ్జిలో చదువు భారతీయ విద్యార్థులందరును యీ రీతిగనే యున్నారని ప్రొఫెసర్ ఆల్ఫ్రెడ్ మార్షలుగారు నాతోనొకమారు చెప్పిరి. భారతీయవిద్యార్థి లెప్పుడును చదువు ముగించగనే ఆయువర్ధక యుద్యోగపు సిఫార్సు ఉత్తరముల కొరకును యోగ్యతాపత్రముల కొరకుపోవుచుందురు. చైనావారును జపానువారును కూడ కేంబ్రిడ్జిలో చదువుచుందురు గాని, వారు విద్య పూర్తికాగానే దేశాభ్యుదయమునకై పాటుబడుటకై తమదేశమునకు కేగుచుందురు. అందువల్లనే అంగ్లదేశమునందు విద్యాయోగ్యత గడించిన చైనా విద్యార్థుల ప్రచార ప్రయత్నమువల్లనే చైనాదేశము నేడు జాతీయోత్తేజము పొందియున్నది.

విద్యార్థులు సాంఘిక సేవ చేయుటవల్ల మీ విద్యాభ్యాసమునకు భంగములేదు. సెలవులలో మీరు యీ ప్రచారము చేయుటవల్ల నూతన మనోవ్యాపకమొకటి మీకు కలిగి మీ బుద్ధిబలము పెంపొందును. ఇట్టి కార్యములవల్ల మీరు గవర్నమెంటువారి కయిష్టులు కాజాలరు. నిజముగా విద్యార్థి కొరకే యీపనులు మీచేత చేయించవలెను. లేనిచో మీరు యీ కార్యములను సమర్థముగా నిర్వహించుటగాని మీలో నందరును పూనుకొనిజేయుటగాని సాధ్యముకాదు.

విద్యార్థులు లౌక్యవ్యవహారములందు పాల్గొనుటకెట్టి యభ్యంతరమును ఎవరును చెప్పజాలరని నాయభిప్రాయము. కాని ఒక్కొక్కప్పుడు విద్యార్థులు ఇంతకన్నను ఎక్కువ సాహసకార్యములను దేశసేవకై పూనుకొనవలసివచ్చుచుండును. [illegible] సందర్భములలో వారి ప్రాణములకే ముప్పువాటిల్లవచ్చును. వారి విద్యాభ్యాసమునకే భంగము కలుగవచ్చును. కళాశాలలను విసర్జించి [illegible] విదేశవస్త్ర విక్రయశాలల వద్ద కూడ సాత్వికనిరోధము చేయుటయును విద్యార్థులు [illegible] వాలసినదని దేశనాయకులు కోరవచ్చును.

గత యూరోపా సంగ్రామ కాలమందు ఇంగ్లాండులో నూయూరోపు ఖండమునందంతటను కళాశాలలలోని విద్యార్థులందరును తండోపతండములుగ పటాలములలో చేరి రణరంగమునకేగి ప్రాణములర్పించిరి. గ్రంథపఠనమునకన్న దేశసంరక్షణమే ఎక్కువదని వారు భావించిరి. ఇందువల్ల ఆవిద్యార్థులకు అగౌరవము పొందిరా? వారి పవిత్రమైన పేరు ప్రతిష్ఠల కదికళంకమయ్యెనా? అందువల్ల యూరోపు ఖండము యొక్క విజ్ఞాన సాహిత్యముల యభివృద్ధి వెనుకబడిపోయెనా? యుద్ధానంతరము సాహిత్యము గాని, భౌతికశాస్త్ర జ్ఞానము గాని నూతన వికాసములను పొందలేదా?

ఒకవేళ మీరు సహాయ నిరాకరణము చేసినయెడల ఆందువల్ల మీయొక్క సత్సంకల్పములు నిరవసువా! మనోదౌర్బల్యము నివసించునా, ఈ జాతి మాంద్యపోకనా పద్ధతియందు నిజమాహాత్మ్యమైన విషయము చెప్పకలదా! తాను నివసించుచున్న దేశములో జరుగుచున్న విషయములను గమనించక, తన దేశములో ప్రతిధ్వనించుచున్న సమస్యలను చెవిని బెట్టక అంధుడై బధిరుడై యుండెడి విద్యార్థి గొప్పవాడా? తన సోదర దేశీయుల కష్టములజూచి సహించజాలక అభిమాన ప్రేరితుడై యుద్యమములో చేరి యుండుననుట విద్యార్థి గొప్పవాడా? ఎవరిని ఎక్కువ ప్రశంసింతురో? సోదరాభిమానము రక్షించ [illegible]. పరిపక్వముల వ్యామోహమే, అన్నింటికన్న కేవల సహజసిద్ధమైనదా?

దేశసేవార్థమైన సందేశములను వెలువడించి విశేషముగా ఆందోళనను చేయుచు కాలక్షేపము చేయుటవల్ల ధీరలక్షణము కల్పునా? కాని మన గురువుల యాజ్ఞలను మనము ఉల్లంఘింపవచ్చునా? ఏమి పవిత్రపు ప్రశ్న! గాంధిమహాత్ముడును నెహ్రూ పండితుడును మనకు గురువులు కారా? భారతదేశములోని యువజనుల శ్రేయమును వారు మాత్రము కోరుటలేదా? కాలేజీలలోని ప్రొఫెసరుల కన్న దేశభక్తులైనను వారికంటెను ఎక్కువగా దేశక్షేమమును యువకుల శ్రేయమును కోరుచున్నారా? అనుమానమునకు తావిచ్చు నాయకుల నిలుపవలయుట వల్ల మనకు బోలెడు చిక్కులు నిర్బంధింపబడుట కద్దు. కనుక ఈ దేశ నాయకులైన గురువులననుసరించుట సిద్ధాంతమై యుండునా! విశ్వవిద్యాలయముల ప్రొఫెసర్లు ఆజ్ఞలకు తలొగ్గుట వివేకమును విశుద్ధ ప్రవర్తనమై యుండునా?

మీ తల్లిదండ్రులు సరే. మీరు యువకులయ్యునను యీ తల్లిదండ్రుల ద్రవ్యసహాయముచే ఆశ్రయించుచుందురు. కాబట్టి మీరు మీ తల్లిదండ్రుల [illegible] వారు మీయందు [illegible] యుద్యమములో చేరవలెనని మా కుటుంబ సందర్భములతో [illegible] యెడల దైవముమీద భారము వేసి దిగండి. మన దేశములో నేడు [illegible]

పేరందరును ఏ విద్యాశాలయందును విద్య శిక్షణపొంది యుండలేదు కాని, మహాత్మా గాంధిగారి ననుసరించుట వల్లనే వారట్టి ఉత్కృష్ట సంకల్పబల మేర్పడినది మన దేశములోని విశ్వవిద్యాలయములు ప్రత్యేకవాటేమండి నేటివరకును జరిగిన విద్యాశిక్షణకన్న మహాత్మా గాంధిగారి అద్భుత ప్రభావమువలన ఒక సంవత్సరములో హెచ్చుగ శీలసంపద యుత్పన్నమైనది. చదువు చాలించినయెడల వచ్చెడి నష్టమేమిటి? జీవనాధారము లేమి నష్టమగుచున్నది? మీరు పట్టభద్రులైన పిమ్మట మీకు లభించెడి యానంద మేమనగా విద్యాపారత్వమే. ఉద్యోగము లెక్కువగ లభించక పోవుటయే. ఇంగ్లాండులో అనేకమంది యువకులు విద్యాలయములో విద్యముగించకనే సైనిక శిక్షణను నాకాదళ శిక్షణమునకును పంపిరి. ఇటువంటి మనదేశములోని బ్రిటిషు అధికారులలో చాలమంది సైనికదళములందుండి శిక్షణపొంది వచ్చినవారే. ప్రపంచజ్ఞానము రాజ్యము జౌదార్యము విశాలదృష్టి బుజువర్తనము విషయములో సైనికోద్యోగులు సివిలు ఉద్యోగులకు తీసిపోరు కాబట్టి పుస్తక పాండిత్యము లేనట్టి లోపము లోకపరిచయ పాండిత్యమువల్ల తీరగలదు

మీరందరు సి వి రామనువలెనే మేధానిధులు కానవచ్చును నూతన శాస్త్రీయశోధనలు చేయవచ్చును అట్టి కృషిపరిశోధనలవల్ల భారతదేశము యెడల విదేశీయులకు గల గౌరవమును హెచ్చుచుండును లోకము గౌరవించుటవల్ల భారతీయుడు తన గౌరవమును కాపాడుకొనుటకు యత్నించును ఆత్మగౌరవము భారతీయులయందు విజృంభించును కావుటచే కవీంద్రుడైనను శాస్త్రవేత్తయైనను దేశాంతర కీర్తిగాంచి జాతీయ గౌరవమును పెంపొందించుటవల్ల జాతీయాభిమాన భావమును పెంపొందించినవా డగుచున్నాడు మన జాతీయ శక్తిత్వమును సృజించినవాడగుచున్నాడు.

త్యాగశీలురు అన్నార్పణములు చేయుచుండగా నిజింకి భరతమాతే ప్రధానముగా నెంచెడి లోభులు సౌఖ్యానుభోగ ములననుభవించుచున్నారు గాంధి అన్సారీ అబ్దుల్ కలాం అజద్ నెహ్రూ ప్రభృతులు చెరసాలల కేగుచున్నారు ... కేగుచున్నారు. యుద్ధములో పోరాడిన పిమ్మట ఇంటిలో హాయిగా కూర్చుండిన ... రాజ్యమేలుటకు వచ్చుచున్నారు అరణ్యమున్నయెడ దాడిచేసి ... రక్తము రదల కున్నట్లు సింహము ... కాని, జీవుల మారికన్న దయ్యాలనే వెనకగానుండి మృగరాజు ... ధారలను తాను పానము చేయుచున్నది

మన భవిష్యత్తు కర్తవ్య కార్యక్రమమును గూర్చి నేనిదియు నిర్ణయించి చెప్పజాలను మనదేశమందలి భిన్నమతసంఘము లను ఏకీభవింపజేయవలెను మతములు వేరైనను రాజ్యప్రయోజనలాభములు అందరికిని సమానముగా నిర్ణయించినట్లే యైయున్నవి జాతియొక్కయు జాతీయాభిమానము వల్లనే ఏర్పడును కేవల జనసమూహము సమిష్టిసంఘము కావలెను శాసనసభ రెండు మందిరములు కలదిగా నుండవలెను రెండు వర్గములుగా ఏర్పడవలెను సమాఖ్య ప్రభుత్వమునందున్న యీరెండు సభ్యవర్గము లో పైసభవారు అధికారమును కలిగియుండవలెను అందులో ఏసంఘమునకుకూడ ఇతరసంఘములపై అధికార దుర్వ్యాపారావకాశములు లేకుండునట్లుగా చేయవలెను ఈవిధానమే రాష్ట్రీయ ప్రభుత్వమునకుకూడ వర్తింపజేయవచ్చును స్వదేశీ దీక్షయే దేశైశ్వర్య ప్రగతి కొక ధర్మసూత్రముగా సర్వత్ర ప్రవహించి యనుష్ఠించవలెను కులస్పర్ధలను అస్పృశ్యతను తొలగించి హిందూసంఘ గౌరవమును కూలిపోకుండ కాపాడవలెను మనము ఇకముందు ప్రజాపాలనిష్టగల ప్రభుత్వ భావము నేర్పాటు చేయబోవుచున్నాము ఇట్టి ప్రభుత్వవిధానమందు ప్రజావాక్యమే కర్తవ్యమగుచుండును కనుక సాంఘిక జీవనము ఇకముందు కొనసాగదు ప్రజాధికారమున కెక్కువ విధేయుల మైయుండుటకు మనము అలవాటుపడవలెను బ్రిటిషు సామ్రాజ్యము నాశ్రయించుటవల్లనే మనకెక్కువ క్షేమకరమని విశ్వాసమునాకు కలదు బ్రిటిషు సామ్రాజ్యమందు ప్రపంచములోని అనేక జాతులు సమాన భాగస్వాములుగా నున్నవి భారతదేశము సంపూర్ణ స్వాతంత్ర్యమును పొందుటకంటె బ్రిటిషు సామ్రాజ్యములో చేరియుండుటయే మంచిది అధినివేశ ప్రభుత్వమైనను సంపూర్ణ స్వాతంత్ర్యమైనను మనము కోరవలసిన జాతీయాభ్యుదయమునకు ప్రయత్నములు సమానముగా ఆవశ్యకములు తీవ్రముగానున్నను మనయంతరాత్మయును మన యాత్మశోధనము మన త్యాగబుద్ధియును తీవ్రముగానే పనిచేయుచుండవలెను సంపూర్ణ స్వాతంత్ర్యమనగా పూర్ణస్వాతంత్ర్యమందుగల ముఖ్యసారమేమని మహాత్ముడు నిర్వచించెను కాబట్టి ఆ ముఖ్యసారము ఏదికలదో అది మనకు లభించినయెడల రాజ్యాంగవిధాన స్వరూప మెట్టిదైనను ప్రమాదములేదు ఏలు సారము లభించినయెడల వస్తుస్వరూపమును గూర్చి వివాదము చేయనవసరము లేదు

జాబులు

ఔరంగాబాదు గుహలు

ఈ గుహల విషయమున ప్రాచీన పరిశోధకమండలి కిదివరకేవిదితమైనను దూరమునందున్న జనసామాన్యమున కంతగ తెలియదని వ్రాయుచూ ఇవి ఔరంగాబాదునకు దాదాపు మూడుమైళ్ళదూరములో నున్నవి ప్రేక్షకులకెయ్యాను లభదర్శనీయములు ఈ గుహలను దర్శించు తలంపున నిప్పుడిప్పుడు కొందరు వచ్చుచున్నారు, ప్రాచీనములగు ఎల్లోరా గుహలవలెనే యివియు తమ శిల్పవిద్యానైపుణ్యమును వెల్లడిపరచుచున్నవి ఈ గుహలు రెండుగుంపులుగ నున్నవి ఈ రెంటియందును మొత్తమున తొమ్మిది గుహలున్నట్లు తెలియుచున్నది ఈ గుహలలో నద్భుతపు రాతిచెక్కడపు పనితనమును బౌద్ధబహుస్త భగవంతుని మొకటియు నాకార పని తలయు తత్సమయవర్గమునదగు గాయామణులయు విగ్రహపుబనిమున కందలికి నవిశ్యదర్శనీయములు—

ఒక చిక్కు

ప్రస్తుత మీ గుహలను దర్శించువారికి కనవను రోడ్డు గాని కరియగు కాలిత్రోవ గానిలేదు గుహలన కరిగ గుర్తించుటకూడ నూతనాగంతుకులకు ప్రయాస అందుచే శ్రీనిజాం ప్రభుత్వము వారిచిరకోరికయును ఈ గుహలదగ్గర రోడ్డును నిర్మించి గుహలదగ్గర మార్గదర్శకఫలకములు (Sign boards) స్థాపించినచో బహుళోపకారము కలిగించినట్లగును ఈ గుహలకొక కాపలావాని నేర్పాటు చేయవలెను. గోడలందు పిల్లలు గుహలలోని చిత్రాదులకు హానికరము ... ప్రాచీన శిల్పవిద్యా ప్రదర్శక మగు నీ గుహల భద్రతయు దర్శకులకు సదుపాయములను ... నేర్పాటు చేయుటయు ప్రభుత్వవిధి యగుట గాని శ్రీ నిజాము ప్రభుత్వమువారు నిర్వహింతురని యాశించుచున్నాను.

(కె ఎల్ శర్మ)

స్టారు ఆఫ్ ఇండియా భీమాకంపెనీ

శ్రీయుత కోటమర్తి వెంకటేశ్వర శర్మగారు హైదరాబాదు తేదీ ౧౩౮ ... గోల్కొండపత్రికలో స్టారు ఆఫ్ ఇండియా కంపెనీ ... జనరల్ అష్యూరెన్సు కంపెనీ ఇన్స్పెక్టరని పేరుపెట్టుకొని ... రాఘవులుగారివిషయము ప్రచురపరచిరి దానిననుసరించి ఎల్లరకును ఇంగు మూలముగా ఈ క్రింది విషయములను తెలియపరచుచున్నాను

వి జి రాఘవులు అను వ్యక్తిని చాలకాలముపూర్వము కంపెనీవారు తొలగించియున్నారు

ఇంతవరకును సదరు రాఘవులుగారికి సొమ్ములు చెల్లింపబడియున్నచో వాటివివరములు ఇప్పటిదాకా ౩౦ వ తేదిలోపుగా కంపెనీ చీఫ్ సెక్రటరి ఆఫీసుకు హనుమకొండ తెలియపరచిన పాలసీపత్రము లాంఛనంగబడును

హైదరాబాదు రెడ్డిహాస్టలు విద్యార్థి వేతనములు

సర్వాధికారుల (గవర్నమెంటు) ... పేదరెడ్డి విద్యార్థులకు విద్యార్థి వేతనము లొసగబడును, కావున ... యున్నంతవరకు అట్టివారలు దరఖాస్తులు రెడ్డిహాస్టలునకు పంపవలయును గడువుముగిసిన తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరింపబడవు దరఖాస్తు ఫారములు రెడ్డిహాస్టలు హనుమంతునిదగ్గర కొరవలెను.

సూచన

విద్యార్థి మిడిలుపరీక్షలో ఉత్తీర్ణుడై యుండవలయును. తన బీదతనమును గూర్చి బాగుగా తెలిసిన ఇద్దరు రెడ్డిజన సంఘసభ్యులచే దరఖాస్తుపై దస్తకత చేయించి పంపవలయును

పి వి రంగారెడ్డి
కార్యదర్శి
రెడ్డిహాస్టలు

ఇకమీదు సదరు రాఘవులుగారికి సొమ్ము ఎవరైన చెల్లించబడినను కంపెనీవారికి ఏవిధమయిన బాధ్యత యుండనేరదు

ఇట్లు,
యం వి సుబ్రహ్మణ్యం చీఫ్ సెక్రటరి
స్టారు ఆఫ్ ఇండియా అష్యూరెన్సుకంపెని
లిమిటెడ్ హనుమకొండ

కోళ్ల తోటపంటల ప్రదర్శనము

ఇందువల్ల అందరికి తెలియజేయునదేమనగా హైదరాబాదుపట్టణములో పురోద్యానవనము (బాగెఆం) నందు ౨౨, ౨౩ ఫర్వర్దీ ౧౩౪౦ ఫసలీ (౨౪, ౨౫ ఫిబ్రవరి ౧౯౩౧) తేదీలలో కోళ్లతోటపంటల ప్రదర్శనము జరుగును. ఇందుకు దేశీయఫలు, పువ్వు, కూరగాయలయొక్కయు, పుంజుల, పెట్టల, కోడిపిల్లల గ్రుడ్లయొక్కయు మంచినమూనాలు తెచ్చినవారికి బహుమతు [illegible]సును.

ప్రదర్శనము ౨౨ ఫర్వర్దీ ౧౩౪౦ ఫసలీ (౨౪ [illegible] ౧౯౩౧) నాడు సాయంత్రమునాలుగున్నర గంటలకు ప్రారంభమగును. ఎడతెగక రెండు దినములవరకుండును.

ప్రదర్శనము చూడగోరువారికి టిక్కెట్టు వెల రెండుఅణాలు (రు ౦, ౨, ౦) హాలీ

నమూనాలు దాఖలు చేయగోరువారికి దరఖాస్తుపారములు నిబంధనల ప్రతులు ఈ క్రింద వ్రాయబడిన కార్యస్థానమందు ఉచితముగా నియ్యబడును

మహకమే నిజామత్ జిరాత్ సర్కారుఆలీ స్టేషన్ రోడ్డు హైదరాబాదు (దక్కన్)	మహమ్మదీఅబ్దుల్ లతీఫు జనరలు సెక్రెటరీ హైదరాబాదు తోటపంటల కోళ్ల ప్రదర్శనము.

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు
1 శ్రీ ఆర్. మూర్తి కబ్బర్ స్టాంపు మేకరు & స్టారి పేరర్ గౌలిగూడ
2 నా॰ గౌరీశంకరవర్మ రెసిడెన్సీబజారు
శ్రీ ధర్మయ్యాచార్యులుగారు భువనగిరి జిల్లా నల్లగొండ

REG No H 45

REG. NM.o. 218

గోలకొండపత్రిక
సుల్తాను బజారు హైద్రాబాదు దక్కన్.
సంవత్సరము చందా
రు. 3-0-0
,, 3-?-0
విడి పత్రిక ?-?

Printed and Published by G. Ramakrisna Reddy at Golakonda Power Press, Hyderabad, Dn. Editor K. Ballakrishna Reddy